నల్లగొండ

# వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 27, మే 2026 16 పేజీలు






2 లో..

# బరితెగింపు వెనుక బలం.. ఎవరిదో..!




- రెచ్చిపోతున్న మట్టి మాఫియా
- విధ్వంసం అవుతున్న చెరువులు
- కాసులు కురిపిస్తున్న నల్లమట్టి
- అడిగే వారే లేరు..
- అంతా ఇష్ట రాజ్యం పట్టించుకోని అధికార యంత్రాంగం
- చెరువుల గుండెల్లో మట్టి మాఫియా గుంతలు..!
- అనుమతి కొద్దీ.. దోపిడి కొండంత..!
- జిల్లాలో నల్లమట్టి దందాపై తీవ్ర ఆరోపణలు
- ఆత్మకూరు మండలంలో వెంచర్ల తరలు తున్నమట్టి రవాణా

యాదాద్రి భువనగిరి బ్యూరో
ప్రభాతవార్త :
జిల్లాలో చెరువులు, కుంటల పేరుతో జరుగుతున్న నల్లమట్టి దందా రోజురోజుకీ విస్తరిస్తూ భారీ స్థాయిలో అక్రమాలకు వేదికవుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ అనుమతులు పరిమితంగా ఉన్నప్పటికీ, వాస్తవానికి వేలాది ట్రిప్పుల మట్టి తరలింపు జరుగుతోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మిషన్ కాకతీయ కింద పూడికతీత పేరుతో ప్రారంభమైన పనులు ఇప్పుడు మట్టి మాఫియాకు ఆదాయ వనరుగా మారిపోయాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.జిల్లాలో భువనగిరి, ఆలేరు, , తుర్కపల్లి, రాజాపేట, మోట కొండూరు ,ఆత్మకూరు, యాదగిరిగుట్ట, పోచంపల్లి, వలిగొండ తదితర మండలాల పరిధిలో చెరువుల వద్ద రాత్రింబవళ్ల జేసీబీలు, ఎక్స్కవేటర్లు, టిప్పర్లు గర్జిస్తున్న దృశ్యాలు సాధారణమయ్యాయి. ఆత్మకూరు మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండానే దర్జాగా అధికారులకు కళ్ళ ఎదుటనే వెంచర్లకు జోరుగా అక్రమ రవాణా జరుగుతున్న అటువైపు కన్నెత్తి చూసే నాధుడే కరువయ్యారు.చెరువుల ఆకృతినే మార్చేస్తున్న తవ్వకాలు ...రైతులకు అవసరమైన పూడికతీతకు మించి లోతుగా తవ్వకాలు చేపట్టి చెరువుల అసలు ఆకృతినే మార్చేస్తున్నారన్న



2 లో..

# చివరి గింజ కొనేవరకు కాంగ్రెస్‌ను నిద్రపోనివ్వం

**దమ్ముంటే ధాన్యం కేంద్రాలకు రా**

**సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి సవాల్**

**కొనుగోలు వ్యవస్థలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని విమర్శ**

**వడపర్తి ఐకేపీ కేంద్రం వద్ద రైతులతో మాట్లాడిన బీజేపీ నేతలు**




### బాల్య వివాహాలను అరికట్టడానికి

# ముందుకు రావాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**నల్గొండ టౌన్ మే 26, ప్రభాతవార్త:**
బాల్య వివాహాలను అరికట్టడంతో పాటు బాలికల అభివృద్ధికి సమాజంలోని ప్రతి ఒక్కరు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం నుండి నిర్వహిస్తున్న మహిళ వారోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నల్గొండ పట్టణంలోని రెడ్ క్రాస్ భవనంలో మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల రహిత తెలంగాణ లక్ష యంతో బాల్య వివాహం నిషేధ చట్టం 2006 పై విద్యార్థులకు ఉద్దేశించి నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. బాలికల అభివృద్ధికి సమాజంలోని ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా

2వ పేజీలో..



2 లో..

## విద్యావ్యవస్థ

# బలోపేతానికి భోజన పథకం

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**
తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యావ్యవస్థలో వినూత్న పథకాలను ప్రవేశపెడుతూ అమలుకు చర్యలు తీసుకుంటుంది. గత విద్యా సంవత్సరం జూనియర్ కాలేజీల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో పలు పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా ముందుకు తీసుకువెళ్లిన నేపథ్యంలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో పాటు పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో ఫలితాల శాతం కూడా పెరిగింది. గత సంవత్సరం జూనియర్ కాలేజీల్లో ప్రత్యేక తరగతుల నిర్వహణ, తల్లిదండ్రుల సమావేశాల ఏర్పాటు, విద్యార్థులకు ఎంసెట్ కోచింగ్, ఎఫ్ ఆర్ ఎస్ అమలు,

**కళాశాలల్లో, పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ పథకం సైతం అమలు**

**పెరగనున్న విద్యార్థుల సంఖ్య, హాజరు శాతం**

**ప్రభుత్వ నిర్ణయం సత్ఫలితాలనిస్తుందని అధ్యాపకుల, తల్లిదండ్రుల ఆశాభావం**

**భోజన, బ్రేక్ ఫాస్ట్ పథక అమలుపై అధికారుల ఫోకస్**

**జూన్ 1న కళాశాలలు, 12న పాఠశాలలు పునఃప్రారంభం**

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ చేపట్టాలి

**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట, మే26,ప్రభాతవార్త:**
జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని , రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం చివ్వెంల మండలం బిబి గూడెం లోని శివ దుర్గ రైస్ మిల్,



2వ పేజీలో..

# బరి తెగింపు వెనుక బలం ఎవరిదో...!

## మొదటి పేజీ తరువాయి..

ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఒక చెరువుకు అధికారికంగా వందల ట్రిప్పులకే అనుమతి తీసుకుని, ఆ తర్వాత వేలాది ట్రిప్పుల మట్టిని రాత్రి వేళల్లో తరలిస్తున్నారట. ట్రాక్టర్లు, భారీ టిప్పర్ల ద్వారా నల్లమట్టిని రియల్ ఎస్టేట్ లేఅవుట్లు, ఇటుక భట్టీలు, ప్రైవేట్ నిర్మాణాలకు తరలిస్తూ కోట్ల రూపాయల వ్యాపారం సాగుతోందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. చెరువుల నుంచి వెలికితీసే నల్లమట్టి సారవంతంగా ఉండటంతో మార్కెట్లో భారీ డిమాండ్ ఏర్పడింది. అత్యంత ఆందోళన కలిగిస్తున్న అంశం ఏమిటంటే, చెరువుల బండలు బలహీనపడేలా లోతైన తవ్వకాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు. నీటి సామర్థం కోల్పోయే ప్రమాదం.. వర్షాకాలంలో చెరువులు నీటిని నిల్వచేసే సామర్థం కోల్పోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో చెరువుల కట్టల దగ్గరే భారీ గుంతలు ఏర్పడి ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయని చెబుతున్నారు. భూగర్భ జలాల పునరుత్పత్తికి కీలకమైన చెరువుల నిర్మాణం దెబ్బతింటే భవిష్యత్తులో తీవ్ర నీటి సంక్షోభం తలెత్తే అవకాశం ఉందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, మైనింగ్ శాఖల మధ్య సమన్వయం లేకపోవడాన్ని మాఫియా అనుకూలంగా మలుచుకుంటోందని సమాచారం. ఒక శాఖ అనుమతి పేరుతో మరొక శాఖ తనిఖీలకు దూరంగా ఉంటోందని, దీంతో అక్రమ రవాణా నిర్బంధం లేకుండా కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అనేక ప్రాంతాల్లో అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందన లేదని గ్రామస్తులు వాపోతున్నారు. కొందరు అధికారుల మౌనమే మాఫియాకు ప్రధాన బలమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పూర్తిగా దెబ్బ తింటున్న రోడ్లు..మట్టి తవ్వకాల వల్ల గ్రామీణ రహదారులు పూర్తిగా దెబ్బతింటున్నాయి. భారీ టిప్పర్ల రాకపోకలతో దుమ్ము కాలుష్యం పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలల దగ్గర, గ్రామాల మధ్య రాత్రివేళ వేగంగా వెళ్లే టిప్పర్లతో ప్రమాదాలు పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుచోట్ల ప్రజలు స్వయంగా అడ్డుకునేందుకు ప్రయత్నించగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నట్లు సమాచారం. మిషన్ కాకతీయ లక్ష్యం చెరువుల పునరుద్ధరణ, నీటి నిల్వ సామర్థ్య పెంపు కాగా, ప్రస్తుతం అదే పథకం పేరుతో చెరువులనే తవ్వి మాఫియా సంపద కట్టేస్తోందని ప్రజాసంఘాలు మండిపడుతున్నాయి. చెరువుల నుంచి వెలికితీసే మట్టి పరిమాణం, రవాణా వివరాలు, రాయల్టీ చెల్లింపులపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ తవ్వకాలపై డ్రోన్ సర్వేలు నిర్వహించి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లాలో ఇటీవల కొన్ని చెరువుల వద్ద స్థానికులు నిరసనలకు దిగిన ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ, అక్రమ తవ్వకాలు మాత్రం ఆగడం లేదని సమాచారం. అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోకపోతే చెరువుల భవిష్యత్తే ప్రశ్నార్థకమవుతుందని పర్యావరణ కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు. చెరువుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# బలోపేతానికై భోజన పథకం

## మొదటి పేజీ తరువాయి..

వివిధ రకాల స్లిప్ టెస్ట్ లు నిర్వహించడం తో కొంతమేరకు ఫలితాలు ఆశాజనకంగా వచ్చాయి. ఎఫ్ఆర్ఎస్‌తో విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలలకు హాజరయ్యారు. ప్రభుత్వ లక్ష్యం కొంతమేరకు నెరవేరింది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ కాలేజీలు, పాఠశాలలను ప్రైవేటు విద్య సంస్థలకు దీటుగా తయారు చేయాలని దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసేందుకు నిర్ణయిం చింది. జూన్ 1న వేసవి సెలవుల అనంతరం జూనియర్ కళాశాలలు పున ప్రారంభం కానున్నాయి. నాటినుండి మధ్యాహ్నం భోజనం తో పాటు విద్యార్థులకు అల్పాహారము, పాలు అందించాలని ఈనెల 23న నిర్వహించిన క్యాబినెట్ సమావేశం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ కళాశాలల బలోపేతానికై ప్రభుత్వము భోజన పథకాన్ని అమలు చేసేందుకు ముందుకు వచ్చింది. ప్రస్తుతము ఉదయము కళాశాలలకు వచ్చిన విద్యార్థులు మధ్యాహ్న సమయంలో ఇంటి ముఖం పడుతున్నారు. అదే మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తే కాలేజీల్లో భోజనం చేసి మధ్యాహ్నం తర్వాత తరగతులకు కూడా హాజరయ్యే అవకాశం ఉంటుంది. దీంతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. క్లాసులు మిస్ కాకుండా రెండు పూటలా తరగతులకు విద్యార్థులు హాజరు కావచ్చు. అంతే కాకుండా ఉదయం అల్పాహారం అందించనున్నారు. ఈ నేపథ్యంలో ఉదయం కళాశాలలకు వచ్చిన విద్యార్థులు సాయంత్రం కళాశాలల సమయం ముగిసేంతవరకు ఉండవచ్చు. ఈ ఉద్దేశంతోనే ప్రభుత్వము తీసుకున్న నిర్ణయాన్ని లెక్చరర్లు, మేధావులు, విద్యావంతులు, తల్లిదండ్రులు స్వాగతిస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో కూడా విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. వేసవి సెలవల్లో ఆ తర్వాత జూన్ మాసంలో లెక్చరర్లు గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తూ 10వ తరగతి విద్యార్థులను, తల్లిదండ్రులను కలుస్తూ ఇంటర్మీడియట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరాలని కోరుతున్నారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధనతో పాటు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని పేర్కొంటూ విద్యార్థులను చైతన్య పరుస్తూ కాలేజీల్లో చేర్పించేందుకు కృషి చేస్తున్నారు. దీంతో విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. వచ్చే విద్యా సంవత్సరానికి ఇప్పటినుంచే ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ప్రచారంలో మధ్యాహ్న భోజనం అమలు, అల్పాహారం అందించే విషయాన్ని విద్యార్థులకు, తల్లిదండ్రులకు తెలియజేయడంతో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. దీంతో విద్యార్థుల సంఖ్య పెరిగి ప్రభుత్వ జూనియర్ కాలేజీలు బలోపేతం అయ్యే అవకాశం మెండుగా ఉంది. ఇప్పటికే రాష్ట్రంలో కొన్ని జూనియర్ కాలేజీల్లో హాస్టల్ వసతి కూడా ఉంది. హాస్టల్ సౌకర్యం ఉన్న కాలేజీల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంది. ఇక మధ్యాహ్నం భోజనం, అల్పాహారం వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేస్తున్న నేపథ్యంలో అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యార్థుల సంఖ్య పెరుగు తుంది. తద్వారా ప్రభుత్వ లక్ష్యం నెరవేరు తుంది. జూనియర్ కాలేజీల్లో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నారు. సైన్స్ విద్యా ర్థులకు ప్రయోగ పరీక్షలు చేయిస్తారు. రెగ్యులర్, వృత్తివిద్యా కోర్సుల విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణీ ప్రతి సంవత్సరం చేస్తారు. క్రీడల నిర్వహణతో పాటు ఎన్ఎస్ఎస్ యూని ట్స్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్ర మాలను కూడా నిర్వహిస్తున్నారు. శీతాకాల శిబిరాలను ఏర్పాటు చేసి ఎన్ఎస్ఎస్ ఉద్దేశాన్ని ప్రాముఖ్యతను తెలియజేస్తున్నారు. ఇక మధ్యాహ్నం భోజనం అమలుతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మంచి రోజులు రానున్నాయి. ఇది ఇలా ఉండగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నారు. ఇక వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అల్పాహారం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. గత సంవత్సరం కొడంగల్ నియోజకవర్గంలో బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. ఆ నియోజకవర్గంలో విజయవంతం కావడంతో 202627 విద్యా సంవత్సరం నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. గత ప్రభుత్వం కూడా 2021లో సీఎం బ్రేక్ ఫాస్ట్ పేరుతో ఒకటి నుంచి 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించాలని నిర్ణయించింది. పూరి, ఉప్మా, అటుకుల ఉప్మా, కిచిడి విద్యార్థులకు అల్పాహారం కింద అందించి ఆ తర్వాత నిలుపుదల చేశారు. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సరం కొడంగల్ నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా ప్రారంభించి వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని తిరిగి ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తుంది. జూన్ 12న వేసవి సెలవల అనంతరం తిరిగి పాఠశాలలు పున ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం మేరకు అధికారులు పథక అమలుపై ఫోకస్ పెట్టారు. అల్పాహారాన్ని విద్యార్థులకు ఎలా అందించాలని విషయమై అధికారులు ఆలోచన చేస్తున్నారు. ఆయా పాఠశాలల్లో తయారు చేసి విద్యార్థులకు అందించాలా లేదా ఒకే చోట వంటశాల ఏర్పాటు చేసి బ్రేక్ ఫాస్ట్ తయారు చేసి ఆయా పాఠశాలలకు సరఫరా చేయాలా అనే అంశాలపై ఆలోచన చేస్తున్నారు. పాఠశాలలు ప్రారంభించే లోపు ఒక నిర్దిష్టమైన నిర్ణయానికి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మధ్యాహ్న భోజనం సందర్భంగా సోమవారం, శుక్రవారం ఉడకబెట్టిన కోడిగుడ్లను అందించే ందుకు ప్రభుత్వ నిర్ణయించింది. ప్రభుత్వ పాఠ శాలల్లో మధ్యాహ్న భోజన పథకం ఆశించిన ఫలి తాలను ఇవ్వడంతో జూనియర్ కాలేజీలో కూడా అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇది ఇలా ఉండగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు రోజువారి బ్రేక్ ఫాస్ట్ ఏమీ అందించాలో మెనూ నిర్ణయించారు. సోమ వారం దోష, చట్నీ, చపాతి, కూర అందిం చనున్నారు. మంగళవారం రెండు ఇడ్లీలు ,సాం బారు, జావ అందిస్తారు. బుధవారం రెండు పూరీ లు అందులోకి ఆలుగడ్డ కుర్మా అందిస్తారు. గురు వారం రెండు ఇడ్లీలు, సాంబారు, జావ అంది స్తారు. శుక్రవారం మిల్లెట్ ఉప్మా, పొంగల్, పా లు అందజేస్తారు. శనివారం రెండు బోండాలు, చట్నీ, రాగి జావ అందించనున్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో విద్యార్థుల సంఖ్యతో పాటు హాజరు శాతం కూడా పెరగనుంది.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ చేపట్టాలి

తిరుమలగిరి మండలాల్లోని ఇటూరు గ్రామంలో సోమేశ్వర రైస్ మిల్ ఇండస్ట్రీ, వ్యవసాయ మార్కెట్, పారా రైస్ మిల్, తాటిపాముల పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే ఆన్ లోడింగ్ చేయాలని, మిల్లర్లు ధాన్యం దిగుమతిలో జాప్యం చేయకూడదని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేలా రవాణా సౌకర్యాలను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ మోహన్ బాబు, డిఎం సివిల్ సప్లై శ్రీధర్ రెడ్డి, చివ్వెంల తహసిల్దార్ చంద్రశేఖర్, తిరుమలగిరి తహసిల్దార్ హరిప్రసాద్, రైస్ మిల్లర్లు యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# చివరి గింజ కొనేవరకు కాంగ్రెస్‌ను నిద్రపోనివ్వం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు సమస్యలపై బీజేపీ రాష్ట్ర నాయకత్వం కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడపర్తి గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీజేపీ ప్రజాప్రతినిధుల బృందం మంగళవారం సందర్శించి రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంది. కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న పరిస్థితులను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడిన బీజేపీ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రైతులు ఎండలో, వర్షంలో ధాన్యం కాపలా కాస్తూ నానా ఇబ్బందులు పడుతుంటే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం 80 శాతం కొనుగోళ్లు పూర్తయ్యాయని చెప్పడం దారుణం. నిజంగా ధైర్యం ఉంటే ఒకసారి కొనుగోలు కేంద్రాలకు వచ్చి రైతుల బాధలు చూడాలి అంటూ సీఎం పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం మూడు వారాల ఆలస్యంగా ప్రారంభించడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆయన ఆరోపించారు. అనేక చోట్ల 40 రోజులుగా ధాన్యం తూకాలు జరగక రైతులు ఆందోళన చెందుతున్నారని, లారీలు లేక కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని విమర్శించారు. ఇప్పటికే వర్షాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యం తడిసి రైతులకు భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో రైతులు తీవ్ర మనస్థాపంతో ధాన్యం రాశుల వద్దే ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటుచేసుకోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని పేర్కొన్నారు. రైతుల కష్టానికి సరైన కనీస మద్దతు ధర కూడా అందించడం లేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు ఆర్థిక సాయం అందిస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. బీజేపీ నేతలు కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తున్న నేపథ్యంలోనే ప్రభుత్వం హడావుడిగా లారీలు పంపిస్తూ పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తోందని ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం స్పందించే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. చివరి ధాన్యం గింజ కొనుగోలు చేసే వరకు రైతుల పక్షాన బీజేపీ నిలబడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిద్రపోనివ్వంఅని హెచ్చరించారు. ఈ పర్యటనలో బిజెపి సీనియర్ నాయకులు కాసం వెంకటేశ్వర్లు, నిజామాబాద్ ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి, భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, ఊట్కూరి అశోక్ గౌడ్ ,పాశం భాస్కర్ వంగేటి విజయభాస్కర్ రెడ్డి, దాసరి మల్లేశం, గుజ్జా సోమ నరసయ్య గుప్తా, తుమ్మల మురళీధర్ రెడ్డి బొట్టు అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర నాయకుల పర్యటన నేపథ్యంలో జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు హాజరయ్యారు. కొనుగోలు కేంద్రం వద్ద కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, రైతులు తమ సమస్యలను బీజేపీ నేతల దృష్టికి తీసుకెళ్లారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిరక్ష్య ధోరణి అవలంబిస్తోందని, తక్షణమే ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు చెల్లింపులు చేయాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిస్థితిపై త్వరలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణ చేపడతామని కూడా హెచ్చరించారు.

# బాల్య వివాహాలను అరికట్టడానికి ముందుకు రావాలి

## మొదటి పేజీ తరువాయి..

ముందుకు రావాలని, బాల్య వివాహాలను అరికట్టేందుకు విద్యార్థులు చైతన్యవంతంగా వ్యవహరించాలని బాల్య వివాహాల వల్ల ఎంతో మంది బాలికల జీవితాలు దెబ్బతింటున్నాయని, కుటుంబాలను ఆవేదన మిగులుతుందని అన్నారు. విద్యార్థులు తమ ప్రాంతాల్లో జరిగే బాల్య వివాహాలపై పోలీసులకు లేదా అధికారులకు సమాచారం అందించాలని, బాలికలు సంఘాలుగా ఏర్పడి తమ సమస్యలను పంచుకోవాలని సూచించారు. బాల్య వివాహాలను అరికట్టడంలో పంచాయతీ కార్యదర్శులు పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వెల్ఫేర్ వీక్ ద్వారా పిల్లలకి అనేక అవకాశాలు కల్పిస్తుందని ప్రతి ఒక్కరు ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని చెప్పారు. విద్యార్థులు సోషల్ మీడియాలో అతి మోతాదులో ఉపయోగించకుండా జాగ్రత్తగా ఉండాలని ఏఐ ఫోటో మార్కింగ్ వంటి సైబర్ సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రతి ఒక్కరికి ఆత్మగౌరవం ఎంతో ముఖ్యమని సమాజంలో తలెత్తుకొని జీవించేలా వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. బాలికలు సమస్యలపై ప్రతినెలా సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. చదువుకోవాలని ఆసక్తి ఉన్న ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకుంటే సహకార అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, సిడిపిఓ లావణ్య, సిడబ్ల్యూసి చైర్మన్ చింతా కృష్ణయ్య, సిడబ్ల్యూసి సభ్యులు భాస్కర్, వెంకన్న, డిసిపిఓ గణేష్ హాజరయ్యారు.

# సురక్షితమైన నల్లగొండ కోసమే కార్డన్ అండ్ సెర్చ్

సరైన పత్రాలు లేని 54 ద్విచక్ర వాహనాలు,2 ఆటోలు
సీజ్ ఇతర రాష్ట్రాల కు చెందిన 18 మంది అనుమానితుల
గుర్తింపు ఎస్పీ శరత్ చంద్ర పవార్





**నల్లగొండ ప్రతినిధి, మే26, ప్రభాతవార్త :** నేర నియంత్రణ లక్ష్యంగా సురక్షితమైన నల్లగొండ కోసమే కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించినట్లు జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ అన్నారు. మంగళవారం తెల్లవారు జామున పట్టణం లోని సతీష్ నగర్ తో పాటు రద్దీగా ఉండే ప్రాంతా లను భారీ పోలీసుల బలగాలు చుట్టిముట్టి పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ , అనుమానితులను గుర్తించి అసాంఘిక కార్యకలాపాలను నిరోధించడమే లక్ష్యంగా ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు నల్లొండ బస్ స్టాండ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ తెలిపారు.రద్దీ ప్రాంతాల్లోని లాడ్జీలు, అద్దె గదులు, రైల్వే స్టేషన్, బస్టాండ్, మెయిన్ సర్కిల్స్ లలో చేపట్టిన తనిఖీలల్లో పలు కాలనీలలో 360 ఇండ్లు తనిఖీ చేసి 46 మంది అనుమానితులను గుర్తించినట్లు చెప్పారు . ఉత్తరప్రదేశ్, బీహార్‌కు తమిళనాడు, అస్సాం, హర్యానాకు చెందిన 18 మంది వ్యక్తులను గుర్తించి వారి నుంచి వేలి ముద్రలు సేకరించి వివరాలు ఆరా తీస్తునట్లు వివరించారు .ఇద్దరు రౌడీషీటర్లు 5 మంది ట్రబుల్ మాంగార్స్ ను గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు . అనుమానం వచ్చి ఆరుగురికి గంజా టెస్ట్ లు నిర్వహించగా ఇద్దరు గంజాయి సేవించినట్లు గుర్తించారు. ప్రభుత్వం నిషేదించిన 16 గుట్కా బ్యాగులను అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు . తనిఖీలలో 4 సెల్ ఫోన్లతోపాటు, సరైన పత్రాలు లేని 54 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు, సౌండ్ పొల్యూషన్ తో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న2 వాహనాలను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే నేరచరిత్ర ఉన్న వ్యక్తులు, రౌడీషీటర్లు పై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు, అక్రమ కార్యకలాపాలపై పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ తనిఖీలలు నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో ఏడుగురు సీఐలు,18 మంది ఎస్ ఐలు , నార్కోటిక్ డాగ్, 200 మంది పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు .

# ప్రకృతి రక్షణే ధ్యేయం

మొక్కలు నాటడమే కాదు..
బిడ్డల్లా సాకుతున్న బాలు గౌడ్ ..
ప్రతి ఇంటికీ ఒక మొక్క నాటాలని
కట్టంగూర్ గ్రామస్తుల పిలుపు



**కట్టంగూర్, మే 26, ప్రభాతవార్త** నేటి ఆధునిక కాలంలో కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న సమాజానికి పచ్చదనం ఒక్కటే సంజీవని అని నమ్మి, పర్యావరణ పరిరక్షణను తన ఆశయంగా మార్చుకున్నారు కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ సామాజిక వేత్త, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాలనరసింహగౌడ్ (బాలు గౌడ్). "హలో సామాజిక సేవ్త కార్యక్రమంలో భాగంగా ఆయన చేస్తున్న నిరంతర కృషి పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనను ఆదర్శంగా తీసుకుంటున్నారు. సాధారణంగా చాలామంది మొక్కలు నాటి చేతులు దులుపుకుంటారు. కానీ బాలనరసింహగౌడ్ అలా కాకుండా, నాటిన ప్రతి మొక్కను పసిబిడ్డలా సంరక్షిస్తున్నారు. స్వయంగా తానే గునపం, పార పట్టి మొక్కలకు పాదులు తీస్తూ, నీరు పోస్తూ, వాటి చుట్టూ రక్షణ చర్యలు చేపడుతున్నారు. ఆయన కొన్నేళ్ల క్రితం నాటిన మొక్కలు నేడు పెద్ద ఫలవృక్షాలు గా మారి పచ్చని నీడను, తియ్యని పండ్లను ఇస్తూ పర్యావరణానికి ఎంతో మేలు చేస్తున్నాయి. "కేవలం డబ్బు పంచడం మాత్రమే సేవ కాదు.. రాబోయే తరాలకు స్వచ్ఛమైన ప్రాణవాయువును, పచ్చని ప్రకృతిని అందించడమే నిజమైన మానవీయ సేవ" అని బాలు గౌడ్ తన పనుల ద్వారా నిరూపిస్తున్నారు. బాలనరసింహ గౌడ్ చేస్తున్న ఈ నిరంతర సామాజిక సేవలను కట్టంగూర్ గ్రామ ప్రజలు కొనియాడారు. ఆయన పర్యావరణ స్పృహను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరుతున్నారు. వర్షాకాలం సమేతంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి ప్రాంగణంలో కనీసం ఒక మొక్కనైనా నాటి, దాన్ని బాధ్యతగా పెంచాలని గ్రామస్తులు పిలుపునిచ్చారు. సమాజంలో ఇలాంటి నిస్వార్థ సేవకులు మరెందరో ముందుకు రావాల్సిన అవసరం ఉందని, ప్రకృతిని కాపాడటం ద్వారానే మానవ మనుగడ సాధ్యమని పెద్ది బాలనరసింహ గౌడ్ (బాలు) చేస్తున్న పర్యావరణ యజ్ఞం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

# ఎం జి యు అకడమిక్ సెనేట్లో పలు అకాడమిక్ అంశాల ఆమోదం

**నార్కట్పల్లి ప్రభాతవార్త మే 26**

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన అకాడమిక్ సెనేట్ సమావేశంలో కీలక విద్యా మరియు ఆర్థిక అంశాలను సమీక్షించి ఆమోదించారు. సమావేశంలో ముఖ్యంగా కీలక అంశాలపై చర్చ జరిగింది.కొత్తగా నియమితులైన డీన్, రిజిస్ట్రార్ నియామకాలు, పదోన్నతులు మరియు అనుబంధ విద్యా విభాగాల బలోపేతానికి సంబంధించిన తీర్మానాలు,విశ్వవిద్యాలయంలో నూతన పీజీ మరియు రీసెర్చ్ ప్రోగ్రాములు ప్రారంభించడానికి సంబంధించిన విద్యా ప్రతిపాదనలు చేశారు.విద్యార్థుల అకడమిక్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సిలబస్ పునర్విమర్శ, కొత్త కోర్సుల ఆమోదం మరియు ఇవాల్యుయేషన్ విధానాల్లో అవసరమైన సవరణల పై చర్చ,2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక లెక్కలు (2024-25) సమర్పణ మరియు ఆమోదం.2025-26 సంవత్సరానికి డ్రాఫ్ట్ బడ్జెట్ మరియు 2025-26 రివైజ్డ్ బడ్జెట్‌ను సెనేట్ ముందు సమర్పించి ఆమోదం పొందారు.ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ సెనేట్ సభ్యుల నిర్మాణాత్మక సూచనలను అభినందిస్తూ, విశ్వవిద్యాలయం విద్యా ప్రమాణాలు, పరిశోధన నాణ్యత మరియు విద్యార్థి సంక్షేమాన్ని మరింతగా అభివృద్ధి చేయడానికి ఈ నిర్ణయాలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపకులపతి ఆచార్య గంగాధర్, ఆచార్య కట్టా నరసింహారెడ్డి, ఆచార్య భాగ్య నారాయణ, ఆచార్య నరేందర్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఆచార్య శ్రీదేవి, ఆచార్య రేఖ ఆచార్య ఆకుల రవి, ఆచార్య అల్వాల రవి, ఆచార్య అన్నపూర్ణ , డా జీ ఉపేందర్ రెడ్డి , డా హరీష్ కుమార్ తదితర అధికారులు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్లు సేనేట్ సభ్యులు పాల్గొన్నారు.




## నేరాలు-దారుణాలు

### డైట్ కాలేజ్ దగ్గర రక్తపు మడుగులో కుటుంబం

ఒకే బైక్‌పై నలుగురు.. వేగం అదుపుతప్పి ఘోర ప్రమాదం..!



**నల్గొండ టౌన్ మే 26, ప్రభాత వార్త:** నల్లగొండ పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో డైట్ కాలేజ్ సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. బైక్ స్కిడ్ కావడంతో రోడ్డుపై నలుగురు ఎగిరిపడ్డారు. తీవ్ర గాయాలతో మహిళ సహా కుటుంబ సభ్యులు విలవిలలాడారు.వెంటనే స్పందించిన స్థానికులు సహాయక చర్యలు చేపట్టి 108 సిబ్బందికి సమాచారం అందించగా సిబ్బంది రాధ, వెంకటయ్య ఘటనాస్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స అందించారు. అనంతరం గాయపడిన వారిని నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ఒకే బైక్‌పై నలుగురు ప్రయాణమే ప్రమాదానికి కారణమన్న స్థానికులు తెలిపారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌పై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఒక్క క్షణం నిర్లక్ష్యం.. కుటుంబాన్ని ఆసుపత్రి పాలుచేసింది.

# కో ఆప్షన్ సభ్యురాలని అభినందించిన కౌన్సిలర్

**చిట్యాల, మే 26, ప్రభాతవార్త**



చిట్యాల మున్సిపాలిటీ నూతన కోఆప్షన్ మెంబర్గా ఏకగ్రీవంగా ఎన్నికైన షేక్ షహజాది ఇబ్రహీంను 9వ వార్డ్ కౌన్సిలర్ ఏర్పుల పరమేష్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# కట్టంగూర్‌లో ఘనంగా మహిళా వారోత్సవాలు

**కట్టంగూర్, మే 26, ప్రభాతవార్త,**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా వారోత్సవాల సందర్భంగా మంగళ వారం కట్టంగూరు మండల కేంద్రంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాష్ రావు, గ్రామ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్, మండల పంచాయతీ అధికారి స్వరూపరాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక సర్పంచ్ ముక్కాముల శ్యామలశేఖర్ మహిళలు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం ప్రాధాన్యతపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు, బాలల రక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన కల్పించారు. చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్: 1098, మహిళా హెల్ప్‌లైన్ నంబర్: 181 ఈ నంబర్ల ద్వారా బాధితులు తక్షణ సహాయం పొందవచ్చని అధికారులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సదస్సులో హాజరైన వారిలో హాస్పిటల్ సూపరింటెండెంట్, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జమున, కట్టంగూర్ మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శారదా రాణి, పద్మావతి, ఐసీపీఎస్ ప్రతినిధి మహేష్ , వార్డు సభ్యులు ఏనుగు సైదులు, ఏకుల సుజాత సైదులు, శ్రీరామ సంధ్యావీరేశం, పురకం శ్రీను పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలపై రాజకీయ వివక్ష తగదు

**కోదాడ,మే 26, ప్రభాతవార్త**

: గ్రామపంచాయతీల అభివృద్ధిపై రాజకీయ వివక్ష సరికాదని మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచుల గ్రామాలకు సంబంధించి నిధుల విడుదలపై రాజకీయ వివక్ష చూపుతూ నిధులు మంజూరు చేయడం లేదని, రాజకీయాలకతీతంగా గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలంటూ మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్యం,తాగునీరు,మౌలిక వసతుల కల్పనకు పెండింగ్ నిధులు తక్షణమే విడుదల చేయాలన్నారు. గ్రామాల అభివృద్ధికి అత్యవసర బడ్జెట్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. కోదాడ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీకి చెంది న గ్రామ పంచాయతీలపై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వివక్షతో నిధుల విడుదలను అడ్డుకుంటోందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అధిక సంఖ్యలో బీఆర్ఎస్ మద్దతుదారులైన



సర్పంచ్‌లను గెలిపించినప్పటికీ కేవలం రాజకీయ కక్షసాధింపుతో ఆయా గ్రామాలకు రావలసిన నిధులను ప్రభుత్వం నిలిపివేయడం దుర్మార్గ చర్య అన్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు పూర్తిగా దెబ్బతిన్నా, మురుగు కాలువలు నిండిపోతున్నా తాగునీటి సమస్యలు తీవ్రతరమవుతున్నా ప్రభుత్వానికి ఏమాత్రం పట్టింపులేకపోవడం విచారకరమన్నారు. వీధి దీపాలు, ట్రాక్టర్ల డీజిల్ వంటి కనీస అవసరాలకే నిధులు లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులను రాజకీయ కారణాలతో ఇబ్బంది పెట్టడం అంటే గ్రామ ప్రజల తీర్పును అవమానించడమే అవుతుంది. బీఆర్ఎస్ సర్పంచ్‌లు గెలిచిన గ్రామ పంచాయతీల పెండింగ్ నిధులను తక్షణమే విడుదల చేయాలన్నారు. నిలిచిపోయిన అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు అత్యవసర బడ్జెట్ కేటాయించాలని కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు రాజకీయాలకు అతీతంగా అన్ని గ్రామాలను సమాన దృష్టితో చూడాలని, గ్రామాల అభివృద్ధిపై ప్రభుత్వం వివక్ష చూపకుండా జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుని గ్రామాల అభివృద్ధికి న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరు సత్ప్రవర్తనతో ఉండాలి



## నేరాలకు పాల్పడితే త్వరతగతిన కఠిన శిక్షలు

**కోదాడ, మే 26, ప్రభాతవార్త :**

అలవాటుగా నేరాలకు పాల్పడితే పిడి యాక్ట్ నమోదు చేస్తాం, జిల్లా బహిష్కరణకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ నరసింహ హెచ్చరించారు. కోదాడ పట్టణం కేంద్రంలో మంగళవారం స్థానిక కాశీనాదం పంక్షన్ హాల్ నందు కోదాడ డివిజన్ స్థాయి పాత నేరస్థులకు, గంజాయి కేసుల్లో ఉన్న నిందితులకు, సస్పెక్ట్ షీటర్స్ కు నిర్వహించిన పరివర్తన, సత్ప్రవర్తన అవగాహన కార్యక్రమంలో పాల్గొని అవగాహన కల్పించారు. నేరాలకు పాల్పడితే సమాజంలో వ్యక్తిగత గౌరవం తగ్గుతుంది, క్షణికావేశంతో నేరాలకు, దాడులకు పాల్పడితే భవిష్యత్తులో సమస్యలు తప్పవు, నేరానికి పాల్పడితే ఏనాటికైనా చట్టపరమైన కఠిన శిక్షలు పడతాయన్నారు. చిన్న చిన్న తప్పులు, నేరాలు చేసి జైలు పాలవకుండా జీవితాన్ని ఆస్వాదించాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని తెలిపారు. గత అనుభవాల నుండి పాఠాలు నేర్చుకుని ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. సత్ప్రవర్తన కలిగి సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, గ్రామాలలో కాలనీలలో జరుగుతున్న అసాంఘిక చర్యల గురించి, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి, గంజాయి గురించి, సమాచారం ఇవ్వాలని, యువత సత్ప్రవర్తనలో నడిచేలా బాధ్యత తీసుకోవాలని తెలిపారు. పోలీసు దర్యాప్తులో నాణ్యత, సాంకేతిక కోణం వేగం పెరిగాయని, నేరాలకు పాల్పడిన వారికి త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా పోలీస్ శాఖ పని చేస్తుందన్నారు. నేరాలకు పాల్పడకుండా, ఇతరులను ఇబ్బందులకు గురిచేయకుండా మంచి ప్రవర్తన కలిగి ఉన్న షీటర్స్ పై షీట్స్ ఎత్తివేయడానికి భవిష్యత్తులో పరిశీలన చేస్తామన్నారు. సమాజంలో యువత నేరాలకు పాల్పడుతున్న తీరును వివరించారు, గంజాయి లాంటి మదకద్రవ్యాల మత్తులో ఆకృత్యాలకు, అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. యువత ఆదర్శంగా ఉండాలని, మంచి జీవితాన్ని అనుభవించాలని, ఉన్నత స్థాయి చేరుకొని ఆదర్శంగా ఉండాలని కోరారు. అలవాటుగా నేరాలకు పాల్పడితే అలాంటి వారిని సమాజం, పోలీస్ శాఖ ఉపేక్షించదని, బైండోవర్ చేయడం, పిడి యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుంది, అవసరమైతే జిల్లా బహిష్కరణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సత్ప్రవర్తన కలిగి సమాజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. మేళ్లచెరువు, గరిడేపల్లి మండలాలలో హత్య కేసుల్లో నేరస్థులకు జీవిత కాలం జైలు శిక్షలు పడ్డాయని తెలిపినారు. కోదాడ రూరల్ పరిధిలోని గణపవరం గ్రామంలో జరిగిన యువకుని హత్యను సాంకేతిక కోణంలో దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేశాం అని తెలిపారు. ముస్లిం సోదరులు జరుపుకొనే బక్రీద్ పండుగ త్యాగాలకు, మత సామరస్యానికి ప్రతీక అని ముస్లిం సోదరులకు ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు. హింసకు తావు లేకుండా అన్ని మతాలవారు కలిసి పండుగ జరుపుకోవాలని సూచించారు. అక్రమంగా గోవులను హింసకు గురి చేయకూడదన్నారు. అక్రమంగా పశువులను రవాణా చేసినా,హింసకు గురి చేసినా అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పట్టణ ఇన్స్పెక్టర్ శివ శంకర్, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణా రెడ్డి, హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు, ఎస్ఐ లు పరమేష్, అజయ్ కుమార్ నవీన్ కుమార్, సుదీర్ కుమార్, హనుమా, సతీష్ రెడ్డి, కోటేష్, అజయ్, గోపాల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకట్రాంపురం గ్రామంలో విషాదఛాయలు

## తండ్రి, కూతురుకు తలకొరివి పెట్టిన ఆడపిల్లలు

**మునగాల,మే 26, ప్రభాతవార్త**

:రోడ్డు ప్రమాదంలో తండ్రి కూతురు మృతి చెందిన సంఘటనతో మండల పరిధిలోని వెంకటరాంపురం గ్రామంలో మంగళవారం విషాదఛాయలు అలుముకున్నాయి. వెంకట్రాంపురం గ్రామానికి చెందిన కీతరాజయ్య ఆయన కుమార్తె సాదె సునీత సోమవారం మునగాల మండల కేంద్రంలో బ్యాంకు పని ముగించుకుని తిరిగి ప్రయాణమై తమ



స్వగ్రామానికి వస్తుండగా మండల పరిధిలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై మొద్దుల చెరువు స్టేజి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి రాజయ్య కూతురు సునీత ఇరువురు మరణించడంతో మంగళవారం పోస్టుమార్టం అనంతరం స్థానిక పోలీసులు వారి మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీంతో వెంకట్రాంపురం గ్రామంలో వారి అంత్యక్రియలు నిర్వహించారు, కీత రాజయ్య కు ముగ్గురు కుమార్తెలు కాగా తనతో పాటు ఒక కుమార్తె మరణించగా, మరొక కుమార్తె ఆయనకు తలకొరివి పెట్టగా, ఇదే ఘటనలో మృతి చెందిన రాజయ్య కుమార్తె సునీతకు ఆమె కూతురు తలకొరివి పెట్టింది. ఒకే కుటుంబంలో ఇద్దరు మృతి చెందడంతో మృతదేహాల వద్ద బంధువుల ఆర్తనాధాలతో గ్రామమంతా విషాదఛాయలు అలుముకున్నాయి, తండ్రికి కూతురుకు ఆడపిల్లలు తల కొరివి పెడుతూ అంత్యక్రియలు నిర్వహిస్తుండగా అక్కడికి వచ్చిన బంధువులు స్నేహితులు గ్రామస్తులు భావోద్వేగంతో కంటతడి పెట్టారు.




## కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సహాయం



**నడిగూడెం, మే 26, ప్రభాతవార్త:**

మండల కేంద్రానికి చెందిన గ్రామీణ వైద్యుడు కందాల కృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందటంతో వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు నడిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుని కుటుంబ సభ్యులకు 25 వేల రూపాయల ఆర్థిక సహాయం మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్,ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్, బాణాల సతీష్ కుమార్,గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాదవి గోపీనాథ్,షేక్ నాజియా రియాజ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొల్ల నర్సిరెడ్డి,వీరాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ పందిరి వెంకటరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి, కాసాని వెంకన్న,ఎలక రామిరెడ్డి,బీరవెల్లి సురేందర్ రెడ్డి, తోట శ్రీనివాస్, కత్తి విజయ్, దేవరంగుల నాగభూషణం, షేక్ మోలానా, శ్రీరాముల శ్రీనివాస్,ఎద్దు రమేష్, బీరవల్లి సుధాకర్ రెడ్డి,మండవ నర్సయ్య, పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెంలో నార్కోటి డాగ్ రోలెక్స్ తనిఖీలు



**నడిగూడెం , మే 26, ప్రభాతవార్త:**

డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది మంగళవారం నడిగూడెంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు .గాంజా లాంటి మాదకద్రవ్యాల నిర్మూలన గుర్తింపు లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తో మండల కేంద్రంలో హోటల్స్, టీ దుకాణాలు, మెడికల్ దుకాణాలు, కూరగాయల దుకాణాలు, బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు, సోదాలు నిర్వహించారు .ప్రస్తుత సమాజంలో గంజాయి లాంటి మాదకద్రవ్యం యువతను సమాజాన్ని పట్టిపీడిస్తుందని దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉండాలని ఎస్సై అజయ్ కుమార్ అన్నారు. దీనిలో భాగంగానే విస్తృత తనిఖీలు నిర్వహించామని, డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని సూచించారు. ఎవరైనా గంజాయి ఉపయోగించేవారు ఉన్న,సరఫరా చేసేవారు ఉన్న సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దున్న శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగరాజు, పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

**చిలుకూరు మే 26, ప్రభాతవార్త :**

చిలుకూరులోని కాలువ ఒడ్డున ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతి మంగళవారం మాదిరిగానే అన్నదానం నిర్వహించారు, అంబాల వెంకటి దంపతులు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ అన్నదానం చేపట్టారు, నరసింహారావు ఆలపించిన శ్రీ హనుమాన్ చాలుసా భక్తి గేయాలు పలువురిని ఆకట్టుకున్నాయి, అర్చకులు చింతా పట్నం రజనీకాంత్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు, ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కూడా వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ బెల్లంకొండ నాగయ్య, లక్ష్మణ్,, సెంబిరెడ్డి,భవాని,సభ్యులు పాల్గొన్నారు.

## పది రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిచేయాలి: ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

కొండమల్లేపల్లి, మే26, ప్రభాతవార్త:



మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా యాసంగి పంట ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ, నిలువ ధాన్యం, ఆయా మండలాల్లో దిగుబడికి తగిన నిలువ సామర్థ్యం, హమాలీల, లారీల కొరత కొనుగోలు వేగవంతం చేయడానికి క్షేత్ర స్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గాలు తదితర అంశాలకు సంబంధించి మంగళవారం మునుగోడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నల్గొండ, యాదాద్రి జిల్లాల అధికారులతో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. నల్గొండ జిల్లా పరిధిలోని మునుగోడు, చండూరు, ఘట్టుప్పల్, నాంపల్లి, మర్రిగూడ మండలాలలో గత సంవత్సరంలో మొత్తం 2,85,560 క్వింటాళ్ల సేకరణ జరగగా, ఈ సంవత్సరం 4,20,430 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఇప్పటికే 3,52,300 క్వింటాళ్ల ధాన్యం కొనుగోళ్లు జరగగా, ఇంకా కల్లాలలో 68130 క్వింటాళ్ల ధాన్యం ఉన్నది. కాగా అనుకున్న దానికంటే ఎక్కువ రెట్లు ధాన్యం దిగుబడి పెరగడానికి తోడు హమాలీలు, లారీల కొరతతోపాటు నిలువ సామర్థ్యం ఉన్న గోదాములు లేకపోవడంతో కొనుగోళ్లలో జాప్యం జరుగుతుందని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. రైతుల ఇబ్బందులు చూసి హమాలీలకు తక్షణ సహాయంగా 10,20,000 రూపాయలు హమాలీలకు ప్రభుత్వం చెల్లించే కూలీకిఅదనంగా ఇంకొంత తాను చెల్లిస్తానని అధికారులకు ఎమ్మెల్యేహామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి మండలంలో గోదాములను పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. మునుగోడులో 2 లక్షల క్వింటాళ్ల ధాన్యం నిలువచేసే గోదాము నిర్మాణాలకు అంచనాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఇక్కడ పండిన ధాన్యాన్ని ఇక్కడి గోదాముల్లోనే నిలువచేసుకునే విధంగా చూడాలన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఇబ్బందులు కలుగకుండా మండలం యూనిట్‌గా తీసుకుని పంటలు దిగుబడిని అంచనా వేసి ముందస్తుగా చర్యలు తీసుకునే విధంగా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో నల్గొండ అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ శ్రీనివాస్, డీఆర్డీఓ నల్గొండ శేఖర్‌రెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, యాదాద్రి డీసీఓ, నల్గొండ ఇన్‌చార్జి డీసీఓ, సివిల్ సప్లై అధికారులు, అన్ని మండలాల ఎమ్మార్వోలు, వ్యవసాయశాఖ, మార్కెటింగ్‌శాఖ అధికారులు, ఆయా మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నిందితులు అరెస్ట్

చండూరు, మే26, ప్రభాతవార్త:

ఈ నెల 24న చండూరు వ్యవసాయ మార్కెట్‌యార్డునందు వ్యక్తుల మధ్య జరిగినగొడవలో, దోటి శివపై నాగిళ్ల నరేష్‌కత్తితో దాడిచేసి గాయపరిచాడు. బాధితుని ఫిర్యాదుతో మంగళవారం నిందితులైన నాగిళ్ల నరేష్, భూషిపాక విజయ్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## సమతుల్య ఎరువుల వాడకంతోనే అధిక దిగుబడులు



మోటకొండూర్, మే 26, ప్రభాతవార్త:

సమతుల్య ఎరువుల వాడకంతోనే అధిక దిగుబడులు వస్తాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు ఎ. గోపాల కృష్ణ రెడ్డి, పుష్పాంజలి అన్నారు. భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ, సంతోష్ నగర్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మేరా గావ్ మేరా గౌరవ్ అవగాహన కార్యక్రమం మండలంలోని చాద గ్రామంలో వారు పాల్గొని మాట్లాడుతూ మట్టి ఆరోగ్య యాజమాన్యం సమతుల్య ఎరువుల వాడకం అనే అంశంపై రైతులకు ప్రత్యేక సదస్సు ఏర్పాటు చేశారు. రైతులు తమ భూముల్లో విచ్చలవిడిగా రసాయన ఎరువుల వాడటం తగ్గించాలని సూచించారు. మట్టి పరీక్షలు చేయించుకుని, భూమిలో ఉన్న పోషకాల లోపాలను బట్టి సమతుల్య పద్ధతిలో ఎరువులు వేసుకున్నప్పుడే తక్కువ ఖర్చుతో నాణ్యమైన, అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు. తోటల పెంపకంలో మరియు మెట్ట పంటల సాగులో రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేష్, స్థానిక సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ పెళ్లిమెళ్లి భూమయ్య, పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

కొండమల్లేపల్లి, మే26, ప్రభాతవార్త:



విద్యుత్ షాకు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన కొండమల్లేపల్లి మండలంలోని గుడి తండా గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం గుడి తండా గ్రామానికి చెందిన నేనావత్ చందు (52) వృత్తిపరంగా చేపలు పట్టేవాడు. కాగా వృత్తిలో భాగంగా మంగళవారం చేపలవేటకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చిన అతను తడిసిన బట్టలను ఇంటి వరండాలో దండెంపై ఆరవేస్తుండగా, గాలి దుమారానికి ఇంటికి సరఫరా అయ్యే విద్యుత్ వైరు దండెంవైరుకు తగలడంతో కరెంటు షాక్ గురై చందు స్పృహ కోల్పోయాడు. చుట్టుపక్కల వారు గమనించి దేవరకొండ ఆసుపత్రికి తీసుకెళ్లగా, వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారని తెలిపారు. మృతుని కుమారుడు నేనావత్ ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై అజ్మీర రమేష్ తెలిపారు.

## వీధిలైట్ల ఏర్పాటు

మర్రిగూడ/గట్టుప్పల్, మే26, ప్రభాతవార్త:

గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామంలో 58 వీధి లైట్లు అమర్చినట్లు సర్పంచ్ చందా శ్రీలత వెంకటేష్ మంగళవారం తెలిపారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామంలో వీధిలైట్లు అమర్చినట్లు సర్పంచ్ తెలిపారు. అనంతరం గ్రామంలో అకాల మరణం చెందిన నారపాక శంకరమ్మ కుటుంబ సభ్యులకు 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు మాధవని వెంకటయ్య, శేఖర్, శంకరప్ప, యాదయ్య, ఐలయ్య, విశ్వనాథారి, శేఖర్ బాబు, శంకర్ నాయక్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దైవ దర్శనం తోనే సానుకూల దృక్పథం .. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

కొండమల్లేపల్లి, మే26, ప్రభాతవార్త:



దైవ దర్శనం తోనే ప్రతి మనిషిలో సానుకూల దృక్పథం అలవాటు అవుతుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని పురాతన శివరామ క్షేత్రాన్ని మంగళవారం సందర్శించి ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. దైవ అనుగ్రహం లేనిది ఏది జరగదని, గుడి ముందు అందరూ సమానులేనని తెలిపారు. గుడి వ్యవహారంలో రాజకీయాలు చేయవద్దని స్థానికులకు తెలిపారు. సానుకూల దృక్పథంతో ఆలోచిస్తే ప్రతిదీ సానుకూలంగానే ఉంటుందని. నెగటివ్ ఆలోచన చేస్తే ప్రతిదీ ఇబ్బందిగానే ఉంటుందని హితవు పలికారు. గుడిలో పరిసరాలలో ప్రత్యేకమైన ఆధ్యాత్మిక భావన విరాజిల్లుతూ ఉంటుందని, ప్రతి ఒక్కరు తమ వ్యక్తిగత స్వార్థంవల్ల గుడి వాతావరణాన్ని కలుషితం చేయొద్దన్నారు. గుడి విషయంలో ప్రతి ఒక్కరు నిస్వార్థంగా పారదర్శకంగా భక్తి భావంతో మెలగాలి అని సూచించారు.

## రాఘవ కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్



ఆలేరు, మే 26 ప్రభాతవార్త :

ఆలేరు పట్టణం ద్వారకా నగర్‌కు చెందిన పులిపలుపుల మహేష్ కుమారుడు పులిపలుపుల రాఘవ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ఒక క్వింటా బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కే సాగర్ రెడ్డి, కౌన్సిలర్లు పస్తం ఆంజనేయులు, జుకంటి సంపత్, చింతకింది మురళి, కాంగ్రెస్ నాయకులు జెట్టా సిద్దులు, ముదిగొండ శ్రీకాంత్, పొరళ్ళ సతీష్, ఆలేటి అనిల్, తాళ్లపల్లి మహేష్, దూడల రాజశేఖర్ లోకేష్, ముదిగొండ ప్రదీప్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

## విత్తన దుకాణాలలో విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీ



కొండమల్లేపల్లి, మే26, ప్రభాతవార్త:

రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని విజిలెన్స్ అధికారులుహెచ్చరించారు. మంగళవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గల విత్తన దుకాణాల్లో విజిలెన్స్ అధికారులుఆకస్మిక తనిఖీ చేపట్టారు. దుకాణాల్లో అందుబాటులో ఉన్న విత్తనాలకు సంబంధించి అన్ని రసీదులను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని షాపుల యజమానులకు సూచించారు. రైతులు లైసెన్స్ కలిగిన దుకాణాలలోనే విత్తనాలు కొనాలని, అలాగే వారు కొన్న విత్తనానికి రసీదు తీసుకోవాలని సూచించారు. రాత్రి వేళలో ఊర్లలో తిరిగి విత్తనాలు అమ్మేవారి నుంచి విత్తనాలు కొని రైతులు మోసపోవద్దని రైతులకు సూచించారు. విత్తన డీలర్లు నాసిరకం విత్తనాలు అమ్మినట్లయితే వారిపైన చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ సిఐ గౌస్‌పాషా, మండల వ్యవసాయ అధికారి జానకిరాము పాల్గొన్నారు.

## మునుగోడు కెజీబీవీలో మౌలిక సదుపాయాల కల్పనకు మాస్టర్ ప్లాన్

కొండమల్లేపల్లి, ,మే26, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఒక వైపు తన తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద నగదు ప్రోత్సాహకాలు అందిస్తూ, మరోవైపు ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తున్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలను మెరుగైన మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టనున్నారు. ఇందులో భాగంగానే సోమవారం పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంగా పాఠశాల ఆవరణను కలియతిరిగి పరిశీలించిన ఆయన విద్యార్థినులకు మౌలిక సదుపాయాలకు సంబంధించి తన వ్యక్తిగత ఇంజనీరుతో మాస్టర్ ప్లాన్ తయారు చేయిస్తానని మాట ఇచ్చి, ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం తన వ్యక్తిగత ఇంజనీరు నారాయణతో కలిసి కస్తూర్బా పాఠశాలను సందర్శించి విద్యార్థినులు సౌకర్యవంతంగా ఉండేలానిర్మాణాలు చేపట్టాలని సూచించారు. 400 మంది విద్యార్థులు చదివే కస్తూరిబా పాఠశాలలో తరగతి గదులు, హాస్టల్ గదులు విడిగా ఉండేలా చూడాలన్నారు. భోజనశాల, వంటగది, వంట సామాను నిలువచేసే ప్రాంతం, విద్యార్థినులు నిదురించే గదులు, నూతన టాయిలెట్లు, బట్టలు ఉతుక్కునే వాష్ ఏరియా, ఆట స్థలం, సంస్కృతిక కార్యక్రమాలు చేసుకునే విధంగా వేదిక, మొత్తం డ్రైనేజీ వ్యవస్థలో సమూల మార్పులు, విద్యార్థినిల సంఖ్యకు అనుగుణంగా సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం, మెరుగైన వర్షపునీటి వ్యవస్థలతో కూడిన మాస్టర్ ప్లాన్ రెడీ చేయాలని వ్యక్తిగత ఇంజనీరు నారాయణను ఆదేశించారు. త్వరలోనే మునుగోడు కస్తూరిబా పాఠశాల ను మెరుగైన వసతులతో నిర్మించేలా మాస్టర్ ప్లాన్ సిద్ధం కానుంది..

# ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేసేలా చర్యలు

## డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి

**చిట్యాల రూరల్, మే 26, ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా పూర్తిచేసేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, సుంకెనపల్లి, ఏపూర్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కాంటాలను పరిశీలించి, లోడింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా గత మూడు రోజులుగా దగ్గరుండి వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్లు, అధికారులకు చెప్పారు. అకాల వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టామని



చెప్పారు. అవసరమైన టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైతే అదనపు కేటాయింపులు కూడా చేస్తున్నామని వెల్లడించారు. రైతులకు తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. మూడు గ్రామాల పరిధిలో ఇప్పటివరకు 36,230 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి, రైతుల ఖాతాల్లో రూ. 6,31,31,954 జమ చేసినట్లు వెల్లడించారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో దంటిక రాజమల్లయ్య, పైళ్ల రాకేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# లక్ష తులసి అర్చన

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మే 26**

నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ వారి జాల వేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వారి జాల వేణుగోపాలస్వామి సన్నిధిలో శ్రీమహావిష్ణువుకి అత్యంత ప్రీతికరమైనటువంటి ఏకాదశి తిథిని పురస్కరించుకొని బుధవారం ఉదయం ఆయనకు ఎంతో ఇష్టమైనటువంటి తులసి దళాలతో శిలక్ష తులసి అర్చనను నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ విశాలాక్షి దంపతులు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు. పూజా కార్యక్రమాల అనంతరం తీర్థ ప్రసాద వినియోగం కలదని అన్నారు.

# బాల్య వివాహాల నియంత్రణ అందరి బాధ్యత

## సర్పంచ్ మేడి శ్రీలత శ్రీను



**చిట్యాల రూరల్, మే 26, ప్రభాతవార్త :** బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వట్టిమర్తి సర్పంచ్ మేడి శ్రీలత శ్రీను అన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో ఐసీడీఎస్, విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ (వీసీపీసీ) ఆధ్వర్యంలో బాల్య వివాహాల బ్రతుకు ఆగం అనే అంశంపై మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్వైజర్ సునీతతో కలిసి సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, నివారణపై అవగాహన కల్పించారు. బాలికలకు 18 ఏళ్లు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం చేయాలని సూచించారు. బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం 18 ఏళ్ల లోపు బాలికలకు, 21 ఏళ్లలోపు అబ్బాయిలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, అలా జరిపించినా లేదా ప్రోత్సహించినా అది కఠినమైన శిక్షార్హమైన నేరమని అన్నారు. చిన్న వయస్సులో పెళ్లిళ్లు జరగడం వల్ల బాలికలు శారీరకంగా, మానసికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే హెల్ప్‌లైన్ల ద్వారా సమాచారం అందించి, తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకునేలా వ్యవస్థను అప్రమత్తం చేయాలని వివరించారు. గ్రామంలో 14 సంవత్సరాలు నిండిన బాలికల తల్లిదండ్రుల నుండి తీర్మాన పత్రాలు తీసుకుని, 18 సంవత్సరాలు పూర్తైన తర్వాతనే వివాహం చేస్తామని రాతపూర్వకంగా హామీ పొందారు. అనంతరం సర్పంచ్ శ్రీలత శ్రీను మాట్లాడుతూ చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అరుణ, ఇందిర, ఆశా కార్యకర్త రజిత, గ్రామస్తులు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి

## సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్



**చిట్యాల రూరల్, మే 26, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో మేడేను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ దిమ్మె వద్ద ఆయన జెండాను ఎగురవేసి మాట్లాడారు. తక్కువ వ్యవధిలో పలుమార్లు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం ప్రజలపై తీవ్ర భారం మోపుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ఇంధన ధరల ప్రభావంతో నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు శీలా రాజయ్య, బూరుగు శ్రీను, విజయ్ కుమార్, కొంపెల్లి రమేష్, బెల్లపు హరిబాబు, సిరివంగి యాదయ్య, బూరుగు గోపికృష్ణ, నర్రా భిక్షంరెడ్డి, యాదయ్య, భగత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపునకు నోచుకోని తెలంగాణ అమరవీరుడు శ్రీపాద బ్రహ్మచారి

## ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్న కుటుంబం

**కట్టంగూర్, మే 26, ప్రభాతవార్త,** ఆయన జీవితకాలమంతా తెలంగాణ మట్టి కోసమే కలగన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన అవశ్యకతను ఊరూరా తిరుగుతూ ప్రజలకు వివరించారు. మలిదశ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించారు. కానీ, స్వరాష్ట్ర కల సాకారమయ్యే క్షణాలను కండ్లారా చూడకుండానే, "తెలంగాణ వస్తుందో రాదో" అనే తీవ్ర ఆందోళనతో 2013 మే 6న గుండెపోటుతో కన్నుమూశారు తెలంగాణ ఉద్యమకారుడు శ్రీపాద బ్రహ్మచారి. రాష్ట్రం సిద్ధించి పన్నెండేళ్లు గడుస్తున్నా.. నేటికీ బ్రహ్మచారి కుటుంబం తెలంగాణ అమరవీరుల కుటుంబంగా ప్రభుత్వ గుర్తింపునకు నోచుకోకపోవడం పట్ల స్థానికంగా తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. తండ్రి బాటలోనే కొడుకు.... తండ్రి బ్రహ్మచారి ఆశయాలను, తెలంగాణ ఆకాంక్షను చిన్నతనం నుంచే వంటబట్టించుకున్న ఆయన చిన్న కుమారుడు శ్రీపాద పవన్ సైతం ఉద్యమంలోకి దూకారు. తెలంగాణ సిద్ధించాలనే ఏకైక లక్ష్యంతో తాను చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగాన్ని సైతం పక్కనబెట్టారు. తెలంగాణ విద్యార్థి జేఏసీ నాయకుడిగా మలిదశ ఉద్యమంలో అత్యంత చురుకైన పాత్ర పోషించారు. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు వేధిస్తున్నప్పటికీ, ఆ కుటుంబం ఎన్నడూ ఉద్యమ బాటను వీడలేదు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత అనేక కుటుంబాలకు ప్రభుత్వ గుర్తింపు, సాయం అందినప్పటికీ.. శ్రీపాద బ్రహ్మచారి కుటుంబానికి మాత్రం నేటికీ న్యాయం



జరగలేదు. ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ అమరవీరులను, నిజమైన ఉద్యమకారులను గుర్తించేందుకు ఖీకే కమిటీని (కె. కేశవరావు కమిటీ) ని నియమించిన నేపథ్యంలో, బ్రహ్మచారి కుటుంబానికి గుర్తింపు దక్కాలని ఉద్యమకారులు డిమాండ్ చేస్తున్నారు. "తెలంగాణ కోసం సర్వస్వం ధారపోసిన శ్రీపాద బ్రహ్మచారి భార్య శ్రీపాద పుష్పలతకు అమరవీరుల కుటుంబంగా గుర్తింపు ఇవ్వాలని, అలాగే ఉద్యమం కోసం కెరీర్‌ను సైతం వదులుకున్న ఆయన కుమారుడు శ్రీపాద పవన్‌ను ఉద్యమకారుడిగా గుర్తించి ప్రభుత్వం గౌరవించాలని, గ్రామ ప్రజలు, స్థానిక యువత, రాజకీయ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. స్వరాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన, సర్వస్వం కోల్పోయిన ఇలాంటి నిస్వార్థ ఉద్యమకారుల కుటుంబాలను గుర్తించి ఆదుకున్నప్పుడే అమరవీరుల త్యాగాలకు నిజమైన గౌరవం దక్కుతుందని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, కేకే కమిటీ స్పందించి శ్రీపాద బ్రహ్మచారి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని స్థానికులు వేడుకుంటున్నారు.

# శ్రీరేణుకఎల్లమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 26**



నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలోని స్ఫూర్తి కళాశాల సమీపంలో గురిజా అశోక్ స్వామి నిర్మాణం చేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం నాడు అమ్మ వారికి అశోక్ స్వామి, ఆలయ అర్చకులు ఉత్తర పల్లి నరసింహాచార్యుల ఆధ్వర్యంలో జనగాం బండారు దాలి ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకాలు, చందన అలంకరణ, నూతన పట్టు వస్త్రాల అలంకరణ, వేప ఆకులతో, వివిధ రకాల పూల మాలలతో అలంకరణ, శ్రీసూక్తం ప్రకారం ప్రత్యేక పూజలు, అష్టోత్తర శతనామావళి పూజ, లక్ష పుష్ప అర్చనలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకుతీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ అర్చకులు ఉత్తర పల్లి మణికంఠ చార్యులు, మహాత్మ గాంధీ గుడి పంతులు చోల్లేటి పవన్ కుమార్ శర్మ, ఉపేంద్ర చారి, గురిజ రామచంద్రులు, గురిజ క్రాంతి, మల్లెబోయిన యాదయ్య, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతురాలికి నివాళులర్పించిన చిరుమర్తి

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మే 26**

మండలంలోని ఔరవాణి గ్రామానికి చెందిన చిట్యాల జమున అనారోగ్యంతో అకాల మరణం చెందారు. మంగళవారం నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి ఓదార్చారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యం

విత్తనం నుంచి విక్రయం వరకు....
రైతన్నల పక్షపాతిగా నిలుస్తోంది ప్రజాప్రభుత్వం .
సాగుకు నీరు అందిస్తూ....
పండిన ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తూ...
సన్నవడ్లకు బోనస్ ఇస్తూ ...రైతు కష్టాన్ని గౌరవిస్తూ..
చివరి గింజవరకు కొనుగోలు చేస్తుంది ప్రజాప్రభుత్వం...
ఎమ్మెల్యే బాలు నాయక్.



**దేవరకొండ, మే 26, ప్రభాత వార్త :** దేవరకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో దేవర కొండలో ధాన్యం సేకరణ,కొనుగోలు వేగవంతపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అన్నదాతల ప్రయోజనాలే పరమావధిగా, కొనుగోళ్లలో జాప్యం లేదా నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. అనేక సవాళ్ల మధ్య కూడా యాసంగి ధాన్యం కొనుగోళ్లను సమర్థవంతంగా నిర్వహిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని రైతుల తరఫున ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ప్రజా ప్రభుత్వ పాలనలో రైతులు ధాన్యం అమ్మిన వెంటనే గంటల వ్యవధిలోనే డబ్బులు వారి ఖాతాల్లో జమ అవుతున్నాయని తెలిపారు.గతంలో చెల్లింపుల కోసం రైతులు రోజులు, నెలలు ఎదురు చూడాల్సి వచ్చేదని, ఇప్పుడు పారదర్శకంగా, వేగవంతంగా చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు. నెలాఖరు నాటికి నియోజక వర్గ వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు వంద శాతం పూర్తి చేయాలని అధికారులను సూచించారు. రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని తెలిపారు.అలాగే ధాన్యం సేకరణ, రవాణా,నిల్వ, రైతులకు చెల్లింపుల ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా నియోజకవర్గ స్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.ముఖ్యంగా అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, ప్రతి ఐకేపీ సెంటర్, రైస్ మిల్లు వద్ద పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జె.సి. శ్రీనివాస్ , ఆర్డిఓ పద్మ ప్రియా, డి.ఎస్.పి శ్రీనివాస్ రావు, డి.ఎం.సి.ఎస్ రాంపత్తి, డి.సి.ఎస్. ఓ వెంకటేశం, డి.సి.ఓ ( ఎఫ్ఎసి ) మైకల్ జోష్, ఏ.డి అగ్రికల్చర్ శ్రీలక్ష్మి, పోలీస్ సిబ్బంది, తహసీల్దార్లు ,రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ జెన్ను స్ఫూర్తితో ప్రజాయుద్ధ పంథా పురోగమనానికి ఉద్యమిద్దాం

సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు
ఎం. డేవిడ్ కుమార్



**నకిరేకల్, ప్రభాతవార్త .మే 26,** భారతదేశంలో అర్ధ వలస, అర్ధ భూస్వామ్య, ఫ్యూడల్ వ్యవస్థను దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథా ద్వారానే కూల్చగలమని కామ్రేడ్ జెన్ను గాఢంగా విశ్వసించి విప్లవోద్యమంలో కొనసాగారని, ఆయన మార్గం అనుసరణీయమని సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం. డేవిడ్ కుమార్ అన్నారు. సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు, ప్రతిఘటన పోరాట యోధుడు కామ్రేడ్ జలగం జనార్దన్ (జెన్ను) ఐదవ వర్ధంతి సందర్భంగా నక్సలిజం - ప్రాధాన్యత అనే అంశంపై స్మారక ఉపన్యాస సభను మంగళవారం నకిరేకల్ పట్టణంలోని కామ్రేడ్ యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో జిల్లా కార్యదర్శి సాగర్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా కామ్రేడ్ జెన్ను చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, రెండు నిమిషాల మౌనం పాటించారు. అనంతరం డేవిడ్ కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ జలగం జనార్దన్ తన 44 సంవత్సరాల రాజకీయ జీవితంలో క్రమశిక్షణ గల పోరాట యోధుడిగా ప్రజా విముక్తి కోసం ఉద్యమాలను నడిపించారని కొనియాడారు. నక్సల్బరీ పోరాటం భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా సాగిన వర్గపోరాటమని, రైతాంగ విముక్తి పోరాటం దేశవ్యాప్తంగా ప్రజలకు దిశానిర్దేశం చేసిందని అన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య హక్కులను కుదించే విధానాలు అమలు చేస్తోందని విమర్శించారు. దేశంలోని ఆర్థిక, రాజకీయ, సామాజిక అసమానతలను తొలగించకుండా ప్రజా ఉద్యమాలను అణచి వేయాలని ప్రయత్నించడం సరికాదన్నారు. ప్రజల్లో చైతన్యం పెంపొందిస్తూ, ప్రజా పోరాటాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు జ్వాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర, ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గజ్జి రవి, వేముల శంకర్, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు ఎం. వెంకటేశ్వర్లు, కార్యదర్శి బి.వి. చారి, ఐఎఫ్ టీయూ జిల్లా అధ్యక్షుడు బొంగరాల నర్సింహా, న్యూడెమోక్రసీ నాయకులు చెరుకు సైదులు, బీరెడ్డి సత్తిరెడ్డి, బూరుగు సత్తయ్య, రావుల లింగయ్య, దేవరకొండ జానయ్య, పుట్ట సత్తయ్య, బీఎంఎస్ నాయకుడు ఖాసీరామ్, పీఓడబ్ల్యూ నాయకులు గజ్జి లక్ష్మి, సైదమ్మ, శారద పాల్గొన్నారు.

# మైనార్టీ విద్యార్థులకు సివిల్స్ ఉచిత కోచింగ్

**నల్లగొండ, మే 26, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారు యు పి ఎస్ సి - సిఎస్ ఈ 2027 పరీక్ష కోసం 20262027 విద్యా సంవత్సరంలో మైనారిటీస్ అభ్యర్థులకు (ముస్లిమ్స్, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలు) ఉచిత కోచింగ్‌ను నిర్వహిస్తోంది. ఇట్టి శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 సీట్లు మరియు అన్ని రిజర్వ్ కేటగిరీలలో వికలాంగు లకు 5 సీట్ల కేటాయించడం జరుగును. హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులందరూ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకొనవలెను మరియు ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటుంది. యుపిఎస్సి (సిఎస్ఇ 2027) యొక్క సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని సాధారణ / ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీస్ అభ్యర్థుల ద్వారా ఆన్‌లైన్ https://cet.cgg.gov.in/tmreis వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులు స్వీకరించబడతాయి మరియు దరఖాస్తులు స్వీకరించడానికి మే 31 వరకు చివరి తేదీ అని. జూన్ 14న ప్రవేశ పరీక్షా నల్గొండ జిల్లా లో గల తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించబడును.

అర్హులైన ఆసక్తి కలిగిన మైనారిటీస్ అభ్యర్థులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగపర్చుకోగలరని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి టి. విజయేందర్ రెడ్డి తెలిపారు.

# బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 26** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం నార్కెట్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కిశోర బాలికలకు చదువు,ఆరోగ్యం భద్రత మరియు నాయకత్వ లక్షణాలపై బాలికలు మరియు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బాల్యవివాహం బతుకు ఆగం అనే నినాదంతో ఎక్కడ కూడా బాల్యవివాహాలు జరగకుండా చూడాలని అటువంటి సంఘటనలు చోటు చేసుకుంటే 1098 నెంబర్ పై సమాచారం అందించాలని అన్నారు. ఈ సందర్భంగా మండలంలో ఎక్కడ కూడా బాల్యవివాహాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ ఎక్కడ బాల్య వివాహాలు చోటు చేసుకోకుండా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ ఆగ ఆసరా అంజుమ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్, ఎం ఎల్ హెచ్ పి లావణ్య, సూపర్వైజర్స్ సరిత, అంజమ్మ, ఐసిడిఎస్ సిబ్బంది, ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు,కిశోర బాలికలు,తల్లిదండ్రులు, హెల్త్ సూపర్వైజర్స్,మెడికల్ స్టాఫ్, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త

# పగటివేళ్లలో వీధి దీపాలు

ప్రభుత్వ ఖజానాకు గండి.
ఎవరు బాధ్యులు...? ఎక్కడ ఈ నిర్లక్ష్యం......?





**దేవరకొండ, మే 26, ప్రభాత వార్త :** పట్టపగలు వెలిగే విద్యుత్ దీపాలు ప్రభుత్వ ఖజానాకు గండి కొడు తున్నాయి. పగటి వేళల్లో కూడా వీధి దీపాలు ఆపకుండా వెలుగు తుండటంతో విద్యుత్ వృథా అవుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో నెలకు వేల రూపాయల విద్యుత్ బిల్లులు అదనంగా భారం పడు తున్నాయని అంటున్నారు. ప్రధాన రహదారులు, కాలనీలు, గ్రామాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యుత్ స్తంభాలపై దీపాలు వెలిగిపోతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఆటోమేటిక్ టైమర్లు సరిగా పనిచేయకపోవడమా...? లేదా సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడమే ఇందుకు కారణమని స్థానికులు చెబుతున్నారు. ఒకవైపు విద్యుత్ ఆదా చేయాలని ప్రభుత్వం అధికారులకు సూచనలు చేస్తుండగా, మరోవైపు ప్రభుత్వ ఆధీనంలోని వీధి దీపాలే పగలు వెలుగుతుండడం విమర్శలకు తావిస్తోంది. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి



**నల్లగొండ, మే 26,ప్రభాతవార్త :** నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ సమావేశం మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ మీటింగ్ హాల్లో జరిగింది. సమావేశంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు కార్పొరేషన్ లోని అన్ని డివిజన్లో విద్యుత్, మంచినీటి, అండర్ గ్రౌండ్ సమస్యలు లేకుండా చూడాలని ఈ సందర్భంగా కార్పొరేటర్లు సమావేశంలో మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి సహకారంతో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వేసవిలో ఎక్కడ కూడా ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షునిగా నియామక పత్రం అందజేత

**చిట్యాల, మే 26, ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా నూతన అధ్యక్షునిగా బోడ స్వామి కి ఎస్సీ డిపార్ట్మెంట్ జాతీయ అధ్యక్షుడు రాజేంద్రపాల్ గౌతమ్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రియతమ్, మానకొండూరు ఎమ్మెల్యే తెలంగాణ స్టేట్ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ లు అందజేశారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ నియామక పత్రాన్ని అందజేశారు. తన నియమాకానికి సహకరించిన జాతీయ, రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు బోడ స్వామి కృతజ్ఞతలు తెలిపారు.

# బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిదీ

**బీబీనగర్, మే 26 ప్రభాతవార్త:**

సమాజంపై అవగాహన లేక గ్రామాల్లో బాల్యంలోనే వివాహాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల వ్యాప్తంగా బాల్య వివాహాలపై మహిళలకు అవగాహన కల్పించారు. మండల కేంద్రంతో పాటు కొండమడుగు, రాయరావుపేట, మక్త అనంతారం గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎన్ రమేష్, సర్పంచులు పంజాల శ్రీనివాస్ గౌడ్, కడెం పాండురంగం, బొర్ర రమేష్, ధర్మబోయిన కిలందర్ లు మాట్లాడుతూ అమ్మాయిలు 18 సంవత్సరాలు వచ్చాక మాత్రమే వివాహం చేసుకోవాలన్నారు. చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల వారికి పుట్టే పిల్లల్లో జన్యుపరమైన సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. బాలికలకు యుక్త వయసు వచ్చిన వెంటనే వివాహాలు చేసి తల్లిదండ్రులు చేతులు దులుపుకుంటున్నట్లు తెలిపారు. అలా చేయడం వల్ల భవిష్యత్తులో వారు అనేక కుటుంబ సమస్యలతో పాటు ఆరోగ్య మానసిక సమస్యలను ఎదుర్కొంటారన్నారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. 18 సంవత్సరాల లోపు ఎవరికైనా వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే 10 98 [sic] కి కాల్ చేసి పిల్లల జీవితాలను కాపాడాలని అన్నారు. పిల్లలను బాగా చదివించి వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించాలని తెలిపారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమాల్లో మండల వైద్యాధికారి డాక్టర్ పావని, వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్ష్మి రవీందర్, కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్, రొడ్డ యమున, సోమ శివకుమార్, నెల్లుట్ల శ్రీశైలం, పిట్టల శ్యామల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కొండమడుగు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఉప సర్పంచ్ అరిగే శ్రీధర్ ముదిరాజ్, ఇలాంటి సభ్యులు బొడ్డు రజిత హరి శంకర్, పురోహితుడు సురేష్ శర్మ, అంగన్వాడీ టీచర్లు శోభారాణి, రహీమున్నీసా బేగం, ఉప్పల అమల, అనూష, ఆశ వర్కర్ లు బాలమణి, సునీత, సరిత, లావణ్య, వివో లు అనిత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు. మక్త అనంతారం గ్రామంలో ఉప సర్పంచ్ గ్యార మనీషా వెంకటేష్, గ్రామ దేవస్థాన కమిటీ చైర్మన్ బింగి ఐలయ్య, కార్యదర్శి చంద్రశేఖర్ అంగన్వాడీ టీచర్ ధర్నా బోయిన కనకదుర్గ, ఆశ వర్కర్ సులోచన తదితరులు పాల్గొన్నారు



# ధాన్యం కొనుగోలు కై రైతు ఎదురుచూపులు

**బీబీనగర్, మే 26 ప్రభాతవార్త:**

ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి మిల్లర్ల దోపిడీని అరికట్టాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బండారు శ్రవణ్ కుమార్ అన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని మగ్దుంపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బండారు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో 105 మంది రైతుల దాదాపు 2000 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్నప్పటికీ అధికారులు తూకం వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తూకం వేసిన 41 కేజీల బస్తాకు బీబీనగర్ మండలంలోని బట్టుగూడెం లో ఉన్నటువంటి కాదాంబరి రైస్ మిల్ యాజమాన్యం బస్తాకు రెండు కిలోల చొప్పున ధాన్యం తరుగు తీయడంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. అదేవిధంగా వర్షాకాలం సమీపిస్తుండడంతో రాబోయే వర్షాలకు కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యం తడిస్తే రైతులు నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికి తూకం వేసిన బస్తాలు కేవలం 400 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయడం జరిగిందని ఇంకా నిలువ ఉన్న 1600 క్వింటాళ్ల ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని, లారీల సమస్య అధికంగా ఉందని లోడు చేసి మిల్లు వద్దకు పంపిన ధాన్యం లో యజమానులు కొర్రెలతో కటింగులు చేస్తున్నారని, లోడు చేసిన లారీలు అన్లోడ్ చేయకుండా మిల్లుల వద్దనే నిలిచిపోతున్నాయని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి మిల్లు యాజమాన్యాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిబంధనల ప్రకారం తూకం వేసి లారీల సమస్యలు తీర్చి కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు. లేని పక్షంలో రైతులతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రోడ్లపైకి వచ్చి ఆందోళన కార్యక్రమాలు చేయాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు గుండెబోయిన మహేష్, శెట్టి బాలమణి, గుండెబోయిన నవ్యశ్రీ, వేదవాతి జనార్ధన్, పెరుమండ్ల బాలస్వామి, శెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా బెల్లి లలిత వర్ధంతి వేడుకలు

**విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేసి న ఎమ్మెల్యే కుంభం**

**భువనగిరి రూరల్ మే 26 ప్రభాతవార్త**

తెలంగాణ ఉద్యమ సాంస్కృతిక శిఖరం, గాన కోకిల బెల్లి లలిత త్యాగం యావత్ తెలంగాణ సమాజం ఎల్లప్పుడూ కీర్తించేలా ఉంటుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద బెల్లి లలిత విగ్రహ నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భువనగిరి వచ్చినప్పుడు ఆమె పోరాటాన్ని,త్యాగాన్ని ప్రత్యేకంగా స్మరించుకున్నారని గుర్తుచేశారు.పార్టీలకు అతీతంగా,కుల సంఘాలు, ప్రజా నాయకులు, ఉద్యమకారులు మరియు లలితక్క అభిమానులు అందరూ కలిసికట్టుగా చేసిన కృషి వల్లే శంకుస్థాపన సాధ్యమైందని ఆయన అభినందించారు బెల్లీ లలితతో అమరులైన ఐదు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్, గ్రంథాలయ చర్మైన్ ఆవైస్ చిస్తి స్థానిక కౌన్సిలర్లు, విగ్రహ కమిటీ సమన్వయ కర్తలు బెల్లి లలిత కుటుంబ సభ్యులు,అభిమానులు,ప్రజా సంఘాలు, కులపాల్గొన్నారు.



## అయోధ్య పుణ్యక్షేత్రానికి పద్మశాలి సత్ర భవనానికి 1,50,000 విరాళం

**ఆత్మకూరు ఎం మే 26 ప్రభాత వార్త**

అయోధ్యలో పుణ్యక్షేత్రంలో పద్మశాలి సత్ర భవన నిర్మాణానికి 1,50,000 విరాళంగా అందజేసిన భువనగిరి యాదాద్రి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు కి ఆత్మకూరు భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తొర్రవీస్టు మాట్లాడుతూ చిక్క వెంకటేశ్వర్లు స్ఫూర్తితో ప్రతి పద్మశాలి సోదరులు తమకు తోచినంత విరాళాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు సాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తి కొలువైన పరమ పవిత్రమైన అయోధ్యలో పద్మశాలి సత్ర నిర్మాణానికి రెండు ఎకరాలు ఐదు గుంటలు కొనుగోలు చేసిన విషయం పద్మశాలి కుల బాంధవుల కు తెలిసిన విషయం వెంటనే వారికి సహాయం అందజేయాలని పేర్కొన్నారు.






# ప్రజా పాలనలో మహిళా సంక్షేమానికి పెద్దపీట



**బీబీనగర్, మే 26 ప్రభాతవార్త**

:తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన వచ్చాక ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదని సర్పంచ్ శిగ నరేష్ గౌడ్ అన్నారు. మండలంలోని మగ్దుంపల్లి గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో బీసీ కాలనీలో 10 లక్షల రూపాయలతో నూతన మహిళా భవన్ నిర్మాణానికి మంగళవారం సర్పంచ్ శిగా నరేష్ గౌడ్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాలతో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా క్యాంటీన్ల ఏర్పాటు ఆంటీ అనేక పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టారని అన్నారు. మహిళలందరినీ కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శెట్టి సోని, ఏఈ రాకేష్, మహిళా సంఘం అధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి, వార్డు సభ్యులు గోపికృష్ణ, సిసి కంబాల పరమేష్, వివోఏ అందే భాగ్యశ్రీ, మట్ట జహంగీర్, శెట్టి అశోక్, ఆకుల వెంకటేష్, అంజయ్య, బాల నరసింహ్మా, మట్ట యశోద, శిగ గీత, ఆకుల మమత, ధనలక్ష్మి, నిర్మల, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు

# శాంతిభద్రతల కోసం గ్రామాల్లో పీస్ కమిటీలు ఏర్పాటు చేయాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు గ్రామాలు, పట్టణ స్థాయిలో పీస్ కమిటీలు ఏర్పాటు చేసి ప్రజల్లో నేరాలపై అవగాహన పెంచాలని రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ సభ్యుడు డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు రాష్ట్ర డీజీపీ సివి ఆనంద్ ను కోరారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్‌ను మంగళవారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం, సీసీ కెమెరాల పర్యవేక్షణ వ్యవస్థ వల్ల రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగుపడుతున్నాయని ఆయన కొనియాడారు. తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశంలోనే అత్యుత్తమంగా నిలవడం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్న వెంకటేశ్వర్లు, సంఘవిద్రోహ శక్తుల కట్టడిలో పోలీసుల పాత్ర ప్రశంసనీయమన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామం, పట్టణంలో అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ శాంతి కమిటీలు ఏర్పాటు చేస్తే నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని అభిప్రాయపడ్డారు. పీస్ కమిటీల ద్వారా ప్రజలకు నేరాలపై ముందస్తు అవగాహన కల్పించడం, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించే విధంగా ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు. ప్రజల సహకారంతో పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి నేరాలను అరికట్టే దిశగా చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసులు తీసుకుంటున్న చర్యలు ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయని డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు తెలిపారు



# పారిశుధ్య కార్మికుల పై స్వర్ణలత వేధింపులను ఆపాలి

**మిర్యాలగూడ, మే 26. ప్రభాతవార్త:.**

స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో తక్కువ వేతనంతో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులపై నర్స్ స్వర్ణలత వేధింపులను ఆపాలని సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆర్డిఓ కార్యాలయం లో వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తక్కువ వేతనంతో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను కొన్ని రకాలుగా వేధింపులకు గురి చేస్తూ వారిపై పెత్తనం చెల్లాయించడమే కాకుండా ఆ కారణంగా వారి వేతనాలు కట్ చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న విషయాన్ని పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టి కి తీసుకెళ్లినప్పుడు ఆమెపైఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. స్వర్ణలత వేధింపులు,ఆగడాల పై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి ఆమెను వెంటనే సస్పెండ్



చేయాలన్నారు. ఆయన వెంట మండల సమితి సభ్యులు గువ్వల మట్టయ్య, ఎస్.కె షమీం తదితరులున్నారు

## డిమాండ్ల సాధన కొరకు ఐక్యంగా ఉద్యమిద్దాం



**మిర్యాలగూడ,మే 26. ప్రభాతవార్త:.**

గ్రామ సమాఖ్యలలో విధులు నిర్వహిస్తున్న తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు ఐక్యంగా ఉద్యమిద్దామని వివో ఓ లఅధ్యక్ష, కార్యదర్శులు కప్పల లక్ష్మి, కంటు చంద్రకళ లు అన్నారు. ఐకెపి వి ఏ ఓ రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు ఈనెల 18 నుండి చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మోకాళ్లపై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు, ..20,000/ల కనీస వేతనం ఇప్పించడంతోపాటు తమను సెర్ఫ్ ఉద్యోగా గుర్తిస్తూ అర్హులైన వారిని సీసీలుగా పదోన్నతి కల్పిస్తూ .. 20 లక్షల ప్రమాద బీమా, ట్యాబ్ సౌకర్యం కల్పించాలని జీవో నెంబర్ 58ను సవరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి బొజ్జ సుహాసిని, జగడం లక్ష్మీపార్వతి, చంద్రకళ, విజయలక్ష్మి, కవిత, లక్ష్మణ్, ధైద యశోద తదితరులున్నారు

## మిర్యాలగూడ ఆర్టీసీ టీఎంయూడిపో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**మిర్యాలగూడ, మే 26 ప్రభాతవార్త**



మిర్యాలగూడ డిపో తెలంగాణ మజ్దూర్ యూనియన్ డిపో కమిటీ సభ్యులు మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని గాయత్రి కంప్యూటర్స్ పై భాగంలో గల కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యదర్శి గోపనబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుమారు వందమంది కార్మిక సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కే శ్యామ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా చామకూరి వెంకటేశ్వర్లు, డిపో కార్యదర్శిగా కొనకంచి అంజిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఉద్యోగ భద్రత తో విలీనం కావాలని జూన్ 2 తేదీన ప్రభుత్వం ప్రకటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, మమత, హైమ, మెరిసి, రజిత, రాధా, బేగం, యాదగిరి, శీను, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై అక్రమ డివైడర్లను తొలగించాలి

**మిర్యాలగూడ, మే 26 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన రోడ్డు డివైడర్లను వెంటనే తొలగించాలని, డ్రా పద్ధతిలో ఎంపికైన అర్హులైన లబ్ధిదారులందరికీ డబుల్ బెడ్రూమ్ ఇళ్లను తక్షణమే కేటాయించాలని డిమాండ్ చేస్తూ భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు, కార్యకర్తలు మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ ముఖద్వారం వద్ద గులాబీ కండువాలు ధరించిన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున మోహరించి ప్రభుత్వానికి, పురపాలక అధికారుల తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని తమ డిమాండ్లను వినిపించారు.గత ప్రభుత్వ హయాంలో పారదర్శకంగా డ్రా తీసి, ఇళ్ల కేటాయింపు ప్రక్రియ పూర్తి చేసినప్పటికీ, ప్రస్తుత పాలకులు అర్హులకు ఇళ్లను అప్పగించడంలో కాలయాపన చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు.లక్కీ డ్రాలో పేరు వచ్చిన ప్రతి పేదవానికి డబుల్ బెడ్రూమ్ ఇల్లు వచ్చేవరకు తమ పోరాటం చేస్తామన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారులపై ఎలాంటి ముందస్తు ప్రణాళికలు లేకుండా, అక్రమంగా



నిర్మించిన డివైడర్ల తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాలు పొంచి ఉన్నాయని వారు ఆరోపించారు. నిబంధనల ప్రకారం లేని డివైడర్లను తక్షణమే తొలగించి రోడ్డు రవాణాను సుగమం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ డి ఈ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎడవల్లి శ్రీనివాసరెడ్డి నాయకులు నాగార్జున చారి, మగ్గం పాషా, కౌన్సిలర్లు గంగుల బిక్షం యాదవ్, గడ్డం దీపిక విజయ్, గుడిసె జానకమ్మ దుర్గాప్రసాద్, అరుణ సుధాకర్, సందేశి రజిని అంజన్ రాజు, మర్రి అంజిబాబు, సునీత కిరణ్, ఎర్రమళ్ళ దినేష్, పద్మ శెట్టి లక్ష్మీ కోటేశ్వరరావు, వార్డు ఇన్చార్జులు భూక్య రాంబాబు, వల్లంపట్ల వినోద్ కుమార్, గంట శ్రావణ్ రెడ్డి, అలీమ్, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు. అనంతరం జై తెలంగాణ నినాదాలతో మున్సిపల్ కార్యాలయ ప్రాంగణం హోరెత్తింది.

## రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన

### నష్టపోయిన పేద ప్రజలకు న్యాయం చేస్తాం

### శాసనసభ్యులు కుంభం

**భువనగిరి రూరల్ మే 26 ప్రభాతవార్త**

పట్టణ కేంద్రంలోని నల్లగొండ చౌరస్తా నుండి హైదరాబాద్ చౌరస్తా వరకు పట్టణ కేంద్రంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులకు మంగళవారం స్థానిక శాసనసభ్యులు కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ ప్రకారం వంద ఫీట్ల రోడ్డు వేయాల్సి ఉన్నప్పటికీ ప్రజలకు ఇబ్బంది కలగకుండా రోడ్డు విస్తరణలో భాగంగా పూర్తి స్థాయిలో నష్టపోయిన పేదలకు న్యాయం న్యాయం చేస్తామని, పట్టణ అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ జాలీగం విగ్నేష్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కమిషనర్, బర్రె జహంగీర్, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, కౌన్సిలర్లు తహేర బబ్లు, బొంతల నర్సింగరావు, బెండ స్వరూప లాల్ రాజ్, చల్ల గురువుల కృష్ణ వేణి రఘుబాబు, పచ్చల జగన్, లైక్ అహ్మద్, పోలిశెట్టి అనిల్, సుజాయత్ అలీ కౌసర్ తదితరులు పాల్గొన్నారు.






## గజలాపురం లో మహిళా వారోత్సవాలు



**మాడుగులపల్లి, మే 26 ప్రభాత వార్త**

ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా, మే 25 నుంచి జూన్ 01 వరకు నిర్వహించే మహిళా వారోత్సవాలలో భాగంగా,మంగళవారం రూరల్ సీడీపీఓ చంద్రకళ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు,గ్రామంలో బాల్యవివాహాలు జరగకుండా జీపీ నుంచి తీర్మానం చేయాలనీ,బాలికలు వారి శారీరక ఎదుగుదలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, స్వయం ఉపాధి తో మహిళలు ఆర్థికంగా ఎదగాల్సిన అంశాలపై వివరించారు. కార్యక్రమం లో సర్పంచ్ రోజా ఉప సర్పంచ్ ఉగ్గిడి సత్య నారాయణ,చైల్డ్ ప్రొటెక్షన్ లీగల్ ఆఫీసర్ వెంకన్న, ఐసీడిఏస్ కౌన్సిలర్ రమణి, అంగన్వాడీ సూపర్ వైజర్ లక్ష్మి,అంగన్వాడీ టీచర్ జానకమ్మ తదితరులున్నారు.

## బాధితులకు పరిహారం చెలించాలి



**మిర్యాలగూడ, మే 26 ప్రభాతవార్త**

యాదాద్రి థర్మల్ ప్లాంట్లో భూములు కోల్పోయిన గిరిజనులకు నష్టపరిహారం ఇవ్వాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధనవత్ ప్రకాష్ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. తండా గ్రామపంచాయతీలలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం తాసిల్దార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ధీరవత్ మోహన్ నాయక్, జిల్లా నాయకులు సచిన్ నాయక్,రామ్ సింగ్ నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## స్కై బార్ ని తొలగించాలని ఎస్ ఎఫ్ ఐ ఆందోళన




**మిర్యాలగూడ, మే 26 ప్రభాతవార్త**

పట్టణం లోని హౌసింగ్ బోర్డు కాలనీలో విద్యాసంస్థలు నివాస గృహాల నడుమ నూతనంగా ప్రారంభించిన స్కై బార్ ని తక్షణమే తొలగించాలని ఎస్ ఎఫ్ ఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి నిరసన తెలిపి మాట్లాడారు. బార్ కి అతి సమీపంలో లిటిల్ ఫ్లవర్ పాఠశాల ఉందని నిత్యం వందలాది మంది విద్యార్థులు అక్కడ నుండి రాకపోకలు సాగిస్తారన్నారు. బార్ కి వచ్చే వినియోగదారులు వాహనదారుల వల్ల తీవ్ర ఇబ్బంది కలుగుతుంది అన్నారు. త్వరలో పాఠశాలలు ప్రారంభం కానున్నందున ఉన్నతాధికారులు, ఎక్సైజ్ అధికారులు స్పందించి అక్కడ నుంచి బార్ ని తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ , వదూద్, రమేష్ రంగా,తులష్యా, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు

## పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

### సిఐటియు డిమాండ్

**గరిడేపల్లి, మే 26, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకూబ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలకు నిరసనగా సిఐటియు ఆధ్వర్యంలో గ్యాస్ బండలతో మంగళవారం నిరసన వ్యక్తం చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రం లో అధికారం లో వున్న బిజెపి ప్రభుత్వం, ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యే వరకు కూడా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచకుండా ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకొని ఎన్నికలలో గెలిచిన అనంతరం దశల వారీగా పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలను పెంచుతూ ప్రజలను మోడీ ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని ఆరోపించారు. ఊహించని విధంగా ధరలు పెంచడంతో పేద ప్రజల పైన భారం పడిందన్నారు. భారతదేశం వెలిగిపోతుంది పేదరికం లేని దేశంగా మారుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్నికల సమయంలో



మాట్లాడిన మాటలు అన్నీ నీటి బుడగల లాగా మారాయని అన్నారు. నిత్యావసర ధరలు పెరిగి ప్రజలుఆర్థికంగా సతమతమవుతున్న పరిస్థితులలో వంటగ్యాసు ధర పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి ప్రజలను మరింత ఆర్థికంగా అణిచివేతకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ పెట్టుబడులకు కార్పొరేట్ శక్తులకు బూర్జువా, భూస్వామ్య వ్యవస్థకు తలవంచి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలను అణచివేతకు గురి చేస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రవి, చారి, మట్టయ్య, హుస్సేన్, నరసయ్య, జానీ, ముస్తఫా, భాస్కర్, చంద్రయ్య, పాండు, శంకర్, వీరారెడ్డి, సుందరయ్య, సంపత్, ఆనంద్ పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు గొప్పవి

**హుజూర్ నగర్ టౌన్, మే 26, ప్రభాతవార్త :**



ఎర్రజెండా నీడ లో భూమికోసం భుక్తి కోసం పోరాటాలు చేసిన అమరుల త్యాగాలు గొప్పవని సి పి ఐ (ఎం) పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. మంగళ వారం సిపిఎం పార్టీ కార్యాల యం అమరవీరుల భవన్ లో దివంగత కామ్రేడ్ పులిచింతల వెంకటరెడ్డి 3 వ వర్ధంతి కార్య క్రమం పార్టీ ఆధ్వర్యంలో నిర్వ హించి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ దివంగత కామ్రేడ్ పులిచింతల వెంకటరెడ్డి రైతుల, పేద ప్రజల పక్షాన పోరాటాలు చేసి వారికి అండగా నిలిచారని కొనియాడారు. దేశంలో రాష్ట్రంలో కమ్యూనిస్టులు నాటి నుండి నేటి వరకు కార్మికుల, కర్షకుల నిరుపేదల కోసం పోరాటం చేస్తూనే ఉన్నారన్నారు కమ్యూనిజానికి ఏనాడు చావు లేదని అది ఎప్పటికీ ఆజేయమన్నా రు. ఈ కార్యక్రమం లో పులి చింతల వెంకటరెడ్డి సతీ మణి పులిచింతల లక్ష్మీ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదు లు, దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్, నాయకులు రేపాకుల మురళి, తురక వీర య్య చిన్నం వీరమల్లు, నాయకులు పాశం వెంకట నారాయణ, జక్కుల వెంకటే శ్వర్లు, పిట్టల నాగేశ్వరరావు, శీలం సాంబయ్య, రేపాకుల వీరస్వామి, నకినబోయిన శంబయ్య, శీలం వెంకన్న, గణప వరపు శ్రీను, పంగా వెంకటి, ముసి ని సాంబయ్య, ఇంటి తిరపయ్య, దుగ్గి వేణు, మీసాల వీరబాబు, తాటికొండ కిషోర్, భానోత్ వెంకటేష్ నాయక్, పులి చింతల నరేందర్ రెడ్డి, పులి చింతల సంజీవ రెడ్డి, బుద్ధి ప్రియాంక, గుగ్గిళ్ళ నరసింహా రావు, బత్తిని అక్కమ్మ, కాసా ని వీరస్వామి వట్టికూటి విజ య్, అహమ్మద్, గొబ్బి అబ్ర హం, పంగ సీతయ్య, పంగ కృష్ణ, తురక మట్టమ్మ, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు విద్యారంగంలో అగ్రస్థానంలో ఉండాలి

**మేళ్ళచెర్వు మే 26 ప్రభాతవార్త:**

స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయంలో మంగళవారంనాడు జరిగిన ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాల కార్యక్రమాలలో ఇన్చార్జ్ యం.పి.డి.ఓ. మహ్మద్ ఇస్సాక్ హుస్సేన్, ఎ.పి.యం. బొల్లెం పంగు సుధాకర్ మాట్లాడుతూ బాలికలు విద్యారంగంలో ఉన్నతస్థాయిలో అగ్రస్థానంలో ఉండాలని కోరారు. అన్ని గ్రామాలలో గల మహిళాసంఘాలు బాలికలను బాగా ఉన్నతంగా చదివించేందుకు ప్రోత్సహించాలని బాలికలు శ్రద్ధగా చదువుకోని గ్రామస్థాయి నుంచి దేశస్థాయి వరకు ఉన్నతస్థాయిలో ఉద్యోగాలు సాధించాలని పరిపాలనా విభాగాలలో ప్రభుత్వశాఖల లో దేశరక్షణశాఖలో మహిళలు ఉన్నతస్థాయిలో ఉండి దేశాభివృద్ధికి శ్రద్ధచూపాలని అన్నారు. ప్రతి కుటుంబములో తల్లిదండ్రులు బాలికలపట్ల ప్రత్యేకశ్రద్ధ తీసుకోని మంచిగా చదివించాలని కోరారు. బాలికల వ్యాయామము కోసం ఆరోగ్యం కోసం మహిళాసమాఖ్య నిధుల నుంచి



5సైకిళ్ళను ఖరీదుచేసామని అన్నారు. అట్టి సైకిళ్ళను నేడు బాలికలతో సైకలింగ్కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం బాలికలు ఈ సైకిళ్ళను ఉపయోగించుకొని సైకిలింగ్ చేయాలని కోరారు. గ్రామాలలో బాల్యవివాహాలను అరికట్టాలని బాల్యవివాహాలు జరుగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో మండల మహిళాసమాఖ్య అధ్యక్షురాలు సైదమ్మ కార్యదర్శి మంగమ్మ కోశాధికారి వీరకుమారితో పాటు అన్ని గ్రామాల మహిళాసంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కిశోర బాలికలకు క్రీడలు, వ్యాయామంపై శిక్షణ

**నేరేడుచర్ల మే 26 ప్రభాతవార్త** ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికా మహిళా వారోత్సవాలలో భాగంగామండల మహిళా సమాఖ్య ఆద్వర్యంలో స్నేహ వేసవి శిబిరం లో ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాజ్యలక్ష్మి, యశోదలు కిషోర బాలికలకుక్రీడలు, వ్యాయమం, యోగ పై శిక్షణ ఇచ్చారు, అనంతరం కిషోర బాలికలకు సైకిల్ ప్రాక్టిస్ చేయించారు, 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరంలో ఉన్న కిశోర బాలికలకు జూన్ 10 వరకు సైకిల్ ప్రాక్టీస్ చేయించనున్నారు ఈ కార్యక్రమంలో ఎండిఓ సోమ సుందర్ రెడ్డి, ఏటీఎం శ్రీనివాస్, ఏపీవో శేఖర్ తదితరులు పాల్గొన్నారు



## పూరి గుడిసె దగ్ధం 50 వేల ఆస్తినష్టం

**నేరేడుచర్ల మే 26 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలం పుల్గంబండ తండ గ్రామ పంచాయతీ పరిధిలోని మూసిఒడ్డు లో బానోతు కోటియా పూరి గుడిసె మంగళవారం సాయంత్రం వంట చేస్తున్న ప్రాంతంలో ఒకసారిగా మంటలు లెసి పూరి గుడిసె పూర్తిగా దగ్ధమై సుమారు 50 వేల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లింది, ప్రభుత్వం తగు ఆర్థిక సహాయం అందించాలని బాధితులు కోరారు, సర్పంచ్ బానోత్ మంగమ్మ పరిశీలించి పరామర్శించి 3000 రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 30 కిలోల బియ్యాన్ని అందజేశారు




## రైతులందరూ రైతు నమోదు చేసుకోవాలి

### వ్యవసాయ సహాయ సంచాలకులు రవి



**నేరేడుచర్ల మే 26 ప్రభాతవార్త** పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న ప్రతి ఒక్కరూ రైతు నమోదు చేసుకోవాలని హుజూర్ నగర్ వ్యవసాయ సహాయ సంచాలకులు రవి కోరారు, ఆయన మంగళవారం నేరేడుచర్ల మండలం దాచారం గ్రామంలో రైతు నమోదు ప్రత్యేక శిబిరంలో మాట్లాడుతూ యూరియా యాప్ త్వరలో నవీకరణ జరుగుతుందని గత సీజన్లో పట్టా బుక్, ఆధార్ కార్డు ద్వారా యూరియా కొనుగోలు జరిగిందని ఈ సీజన్ నుంచి కేవలం రైతు నమోదు ఐడి తో మాత్రమే ఆన్లైన్ బుకింగ్ చేయాలన్నారు, రైతులు గమనించి రైతు నమోదు చేసుకొనిరైతులు త్వరితగతిన నమోదు చేసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జావేద్, వ్యవసాయ విస్తరణ అధికారి సంధ్య, చిల్లేపల్లి సహకార సంఘం సిబ్బంది సౌజన్య, గ్రామ సర్పంచి వీరారెడ్డి, రామ్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు

## పవనసుతుడికి పంచామృతాభిషేకాలు

**నేరేడుచర్ల మే 26 ప్రభాతవార్త**



నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో కొలువైన అంజనీ పుత్రుడు పవనసుతుడికి మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో పంచామృత అభిషేకాలు చేశారు, ఆవు పాలు, ఆవు నెయ్యి, పంచదార, గంధం, తేనె వివిధ రకాల పండ్ల రసాలతో వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా ప్రత్యేక అభిషేకాలు, ఆకు పూజ, నీరాజనం మంత్రపుష్పం పూజా కార్యక్రమాలను నిర్వహించారు, అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్త రాచకొండ రామచంద్రరావు, ఆలయ కమిటీచైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి, జెట్టి వెంకటేశ్వర్లు, నిమ్మగడ్డ సుబ్బారావు, చింతకుంట్ల శ్రీనివాస్, కోక్కండ్ల వెంకటేశ్వర్లు, కత్తి సుధాకర్ రెడ్డి, కాంపల్లినారాయణరెడ్డి, రమణ, లచ్చిరెడ్డి, వెంకట్ రెడ్డి, ముక్కపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణములు

**మేళ్ళచెరువు మే 26 ప్రభాతవార్త:** స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి, శ్రీగోదాభూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి, శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయాలలో మంగళవారం హనుమాన్ చాలీసా పారాయణ ములు, అర్చనలు, అభిషేకములు, మంగళ హారతులు, దైవనామస్మరణ భజనాకార్యక్రమాలు, గుడిసేవలు, వివిధ పూజాకార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో శెట్టి రాజకుమార్, సుధర్శనమ్ ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమా చార్యులు, నరగిరినాథుని నరసింహాచార్యులు, రంగభట్టరా చార్యులు, నళ్ళాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషుతో పాటు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సింగారం రైతుల ఆగ్రహం



### సబ్ మార్కెట్ యార్డుకు తాళం.. .. ధాన్యాన్ని దగ్ధం చేసి నిరసన..

**రాజాపేట మే 26 ప్రభాతవార్త**

ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని ఐకెపి కేంద్రం ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తూ బుధవారం రాజాపేట మండలం సింగారం గ్రామానికి చెందిన రైతులు రాజాపేట లోని ఆలేరు వ్యవసాయ మార్కెట్ సబ్ యార్డ్ గోదాము ఎదుట నిరసన వ్యక్తం చేశారు. గోదాము గేటుకు తాళం వేసి ముందు బైఠాయించి నిరసన తెలుపుతూ నినాదాలు చేశారు. ధాన్యం బస్తా ను దగ్ధం చేసి ప్రభుత్వానికి అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గతంలో కంటే ఈసారి మూడు రెట్లు ధాన్యం పండిందని 70 లారీల ధాన్యం పండగా కేవలం 15 లారీల ధాన్యం మాత్రమే మిల్లుకు తరలించడం జరిగిందని మరో రెండు వందల కుప్పల ధాన్యం ఐకెపి కేంద్రంలోని ఉందని రైతులు చెప్పారు. నెల రోజులు దాటిన ధాన్యం కొనుగోలులో శ్రద్ధ చూపకపోవడంతో వేగంగా సాగడం లేదని రైతులు ఆరోపించారు. క్వింటాలకు మూడున్నర కిలోల ధాన్యం ఎక్కువ తూకం వేయడంతో



పాటు బస్తాకు రెండు రూపాయలు వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. సింగారంపై నిర్లక్ష్యం వహించడం వల్లనే కొనుగోలు పూర్తిగా ఆలస్యం అవుతుందని రైతులన్నారు. ఈ సమయంలోనైనా అకాల వర్షం పడే పరిస్థితులు ఉన్నాయని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతారని మాజీ సర్పంచ్ కర్ల కరుణాకర్ రెడ్డి హెచ్చరించారు. అధికారుల పాలకుల నిర్లక్ష్యం వల్ల ధాన్యం కొనుగోలు ఆలస్యం అయితే తడిసిన ధాన్యాన్ని కూడా తప్పకుండా షరతులు లేకుండా కొనుగోలు చేయాలని కరుణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. గేటు ముందు ధాన్యం బస్తా దగ్ధం చేసి నిరసన చేస్తుండగా ఎస్సై లింగారెడ్డి రైతులకు నచ్చజెప్పారు. రేణిగుంట పిఏసిఎస్ సీఈవో సెల్వేరు శేఖర్ హామీ మేరకు రైతులు తమ నిరసన ధర్నాను విరమించుకున్నారు. ధాన్యం కొనుగోలు, రైస్ మిల్ లకు తరలింపు లో వేగం పెంచకపోతే మూడు రోజుల్లో కలెక్టర్ కార్యాలయం ముందు తమ ఆందోళన చేపట్టనున్నట్లు రైతుల పక్షాన కర్ల కర్ణాకర్ రెడ్డి హెచ్చరించారు. బొంతుగుల ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ధాన్యం బస్తాలకు నిప్పంటించి నిరసన తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ వల్లపు ప్రదీప్ సందర్శించి పరిస్థితులను చక్కబెట్టే క్రమంలో చర్యలు తీసుకున్నారు

# మండుటెండలో ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

**రాజపేట, మే 26 ప్రభాతవార్త**

రాజపేట మండలంలోని దూది వెంకటాపురం, నమిలే గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పని ప్రదేశాల్లో కూలీలతో మాట్లాడిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జూకంటి పౌలు మాట్లాడుతూ మండుటెండల్లో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్నప్పటికీ, కూలీలకు అవసరమైన కనీస సౌకర్యాలు అందించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పని జరిగే ప్రదేశాల్లో కూలీలు సేదతీరేందుకు నీడ, దాహం తీర్చుకునేందుకు తాగునీరు, అత్యవసర పరిస్థితుల్లో చికిత్స అందించేందుకు ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉదయం 8 గంటల నుంచే ఉష్ణోగ్రతలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో,



గ్రామాలకు మూడు నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న పని ప్రదేశాలకు కాలినడకన వెళ్లి కూలీలు పనులు చేయాల్సి వస్తోందని అన్నారు. పంటల సీజన్ పూర్తయిన అనంతరం ఉపాధి హామీ పనులపై ఆధారపడుతున్న గ్రామీణ కూలీలకు గ్రామాల వారీగా పనులు కల్పిస్తున్నప్పటికీ, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు లేకపోవడం పలు విమర్శలకు తావిస్తోందన్నారు. కూలీలు గ్రామాల నుంచి మంచినీరు తెచ్చుకుని పనులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, సంబంధిత అధికారులు సమస్యను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. పని ప్రదేశాలకు సమీపంలో చెట్లు లేకపోవడంతో కూలీలు ఎండలోనే పని చేయాల్సి వస్తోందని, కొన్ని చోట్ల ఒకటి లేదా రెండు నీటి క్యాన్లతో సరిపెడుతున్నారని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి తాగునీరు, విశ్రాంతి కోసం నీడ, వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ఉపాధి కూలీలకు సంవత్సరానికి 200 రోజుల పని కల్పించాలని, రోజువారీ వేతనం రూ.600కు పెంచాలని, పట్టణ ప్రాంతాల్లోని పేదలకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. పని ప్రదేశాల్లో రోజుకు రెండు పూటల ఫోటోలు తీసే విధానాన్ని రద్దు చేయాలని కూడా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కట్టా రవి, నీలం బిక్షపతి, పులి బాబు, పరమేష్ కొలనుపాక బాలయ్య, రేష్మ, నీలం రజిత, ఎండి సమీర్యా సయ్యద్ నజీయా, కట్కూరి లక్ష్మి, చిన్న అలివేలు, గంజి మురళి, దండు కళ్యాణి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి: బిజెపి

**ఆలేరు, మే 26 (ప్రభాతవార్త):**

రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రాష్ట్ర శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, శాసనసభ ఉపపక్ష నేత పాయల్ శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "రైతు గోస బీజేపీ భరోసా" బస్సు యాత్రలో భాగంగా మంగళవారం ఆలేరు మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీజేపీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన నాయకులు, ధాన్యం కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో వారు మాట్లాడుతూ. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించి, తడిసిన ధాన్యాన్ని కూడా నిబంధనల మేరకు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులు పండించిన



పంటకు గిట్టుబాటు ధర కల్పించి, ఎలాంటి ఆలస్యం లేకుండా కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే ధన్పాల్ సింగ్, ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి, రాకేష్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, ఎంపీ కోడం నగేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు బసవరాజు లక్ష్మయ్య, జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీధర్ రెడ్డి, దాసరి మల్లేశం, వట్టిపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కామిటి కృష్ణ, తడిసిన మల్లారెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి ,మండలాల అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్ , నంద గంగేష్ , గుండ్లపల్లి మహేశ్వరి సత్యనారాయణ, కర్రి ప్రవీణ్, శ్రీధర్ రెడ్డి, కాశినాదం విజయ్ రెడ్డి, మేకల శ్రీను, వినోద్ నాయక్, రమేష్ ,కౌన్సిలర్లు బొట్ల సంపత్, పాశి కంటి సంపత్, జిల్లా కౌన్సిల్ నెంబర్లు వడ్డెమన్ నరేందర్, భోగ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు ఏలుగల వెంకటేష్, బైరి మహేందర్ గౌడ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు హనుమంతు, తునికి దశరథ, జంపాల శ్రీనివాస్, సముద్రాల కల్పన, బీజేవైఎం నాయకులు కుమారస్వామి, తెరల శంకర్, వడ్డేపల్లి కిషన్, సందీప్, తేరాల మంజుల, సెంటర్ నిర్వహకులు వస్పరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట వార్త



### సాయం చేసిన స్నేహితులు

**రాజాపేట, మే 26 ప్రభాతవార్త**

రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన ఇంజ ఇస్తారి మృతి చెందగా ఆయన పెద్ద కుమారుడు ఇంజ మహేష్ తోటి ఎస్ ఎస్ సి బ్యాచ్ స్నేహితులు మంగళవారం పరామర్శించి 16 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.

### సాయం చేసిన సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు

**రాజాపేట, మే 26 ప్రభాతవార్త**

రాజపేట మండలం పాముకుంట గ్రామానికి చెందిన వట్టిపల్లి బాలమ్మ మరణించగా కుటుంబానికి సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు స్థానిక సర్పంచి రంగా నరేష్ గౌడ్ మంగళవారం ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి పరామర్శించారు. వార్డు సభ్యులు బత్తిని పాండు, బచ్చాల శేఖర్, రఘుపతి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

### బాల్యవివాహాలను అరికట్టాలి...

**రాజాపేట: మే 26 ప్రభాతవార్త**

బాల్య వివాహాలను అరికట్టడం బాధ్యతగా భావించాలని మండలంలోని రేణిగుంట సర్పంచ్ కర్రే వెంకటేష్ పిలుపునిచ్చారు. మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై నిర్వహించిన అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఉపసర్పంచ్ బొల్ల హర్షవర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు బర్రె మల్లేశం, సత్య కళ, భబిత, కళ్యాణి, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ పాండురంగ స్వామి, రంగయ్య, దేవిక, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రంలో హమాలీకి తేలుకాటు

**రాజాపేట, మే 26 ప్రభాతవా**

రాజపేట మండలం లక్ష్మక్కపల్లి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పనిచేస్తున్న హమాలి తేలుకాటుకు గురయ్యారు ఈ విషయం తెలిసిన వెంటనే రేణిగుంట పిఎసిఎస్ సీఈవో సిల్వేరు శేఖర్ చికిత్స నిమిత్తం హుటాహుటిన ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతానికి హమాలి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలిసింది

### పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి

**తుర్కపల్లి ,మే 26 ప్రభాతవార్త**

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో తుర్కపల్లి గ్రామ పద్మశాలి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షునిగా పెండెం జ్ఞానేశ్వర్, గౌరవ అధ్యక్షునిగా అంబటి చెన్న కిష్టయ్య, ఉపాధ్యక్షునిగా కళ్యాణం కృష్ణ ప్రధాన కార్యదర్శిగా పెండెం నరసింహులు, జాయింట్ సెక్రెటరీగా పిండం నరేందర్, కోశాధికారిగా సామల నర్సింలు ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా పెండెం రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పెండెం జ్ఞానేశ్వర్



మాట్లాడుతూ పద్మశాలిలు అందరూ ఐక్యంగా ఉండి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందజేస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుని సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెండెం రాములు, పెండెం బలరాం ,పెండెం పాండు, పెండెం శంకర్, పెండెం బాల శంకర్, పెండెం పాండు, గణపురం వనిత్, పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

**తిరుమలగిరి మే 26 ప్రభాతవార్త.**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని మరియు రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం చివ్వేంల మండలం బిబి గూడెం లోని శివ దుర్గ రైస్ మిల్, తిరుమలగిరి మండలాల్లోని ఇటూరు గ్రామంలో సోమేశ్వర రైస్ మిల్ ఇండస్ట్రీ, వ్యవసాయ మార్కెట్, పారా రైస్ మిల్, తాటిపాముల పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే ఆన్ లోడింగ్ చేయాలని, మిల్లర్లు ధాన్యం దిగుమతిలో జాప్యం చేయకూడదని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేలా రవాణా సౌకర్యాలను పర్యవేక్షించాలని అధికారులను



ఆదేశించారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ మోహన్ బాబు, డిఎం సివిల్ సప్లై శ్రీధర్ రెడ్డి, చివ్వేంల తహసిల్దార్ చంద్రశేఖర్, తిరుమలగిరి తహసిల్దార్ హరిప్రసాద్, రైస్ మిల్లర్లు యజమానులు తదితరులు పాల్గొన్నారు

# మహిళ సమాఖ్యల ద్వారా సైకిళ్లు ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**తిరుమలగిరి మే 26 ప్రభాతవార్త.**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఖిప్రజా పాలన ప్రగతి ప్రణాళికఖిలో భాగంగా మహిళా సాధికారత కోసం మంగళవారం తిరుమలగిరి మండల సమైక్య ఆధ్వర్యంలో ఖిమహిళా శక్తిఖి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తిరుమలగిరి మహిళ సమైక్య ఆధ్వర్యంలో స్నేహ సంఘాల బాలికలకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత బాలికల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. బాలికలకు క్రీడల పట్ల అవగాహన కల్పించడంతో పాటు, సైక్లింగ్ నేర్చుకోవాలనే ఆసక్తి, మక్కువ ఉన్న విద్యార్థినులను ప్రోత్సహించేందుకు ఈ సైకిళ్లను అందజేసినట్లు తెలిపారు. సైక్లింగ్ అనేది శారీరక దృఢత్వానికి మాత్రమే కాకుండా, బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఎంతగానో



తోడ్పడుతుందని ఆయన అన్నారు. మహిళా శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలు, బాలికలు అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో తిరుమలగిరి తహసిల్దార్ హరి ప్రసాద్, ఎంపీడీవో లాజర్, ఏపిఎం లక్ష్మి సిసి నాగయ్య,ఎమ్మెస్ అధ్యక్షురాలు కవిత తదితరులు పాల్గొన్నారు.

# భూమి తగాదా హత్య కేసు ఛేదన

**.12 గంటల్లో ఐదుగురు నిందితుల అరెస్టు.**

**జిల్లా ఎస్పీ నరసింహ**




**.సూర్యాపేట, మే 26 ప్రభాతవార్త:**

రూరల్ పరిధిలోని సోలిపేట గ్రామ శివారులో జరిగిన జయరాములు హత్య కేసును పోలీసులు 12 గంటల్లో ఛేదించి ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. హత్యకు ఉపయోగించిన గొడ్డలి, ఒక ద్విచక్ర వాహనం, నాలుగు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ నరసింహ వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం సోలిపేట గ్రామానికి చెందిన జయరాములు గతంలో తనకు వారసత్వంగా వచ్చిన మూడు ఎకరాల వ్యవసాయ భూమిని తన తమ్ముడు కృష్ణయ్యకు కౌలుకు ఇచ్చాడు. అనంతరం పిల్లల చదువులు పూర్తయ్యాక గ్రామానికి తిరిగి వచ్చి స్వయంగా వ్యవసాయం,చేసుకుంటుండటంతో భూమి, గెట్టు, ఇంటి హద్దుల విషయంలో కుటుంబ సభ్యుల మధ్య తరచూ వివాదాలు జరుగుతున్నాయి.ఈ క్రమంలో కృష్ణయ్య, అతని కుమారుడు కిరణ్, కోడలు మోనిక, భార్య లక్ష్మమ్మతో పాటు పొరుగింటి రామచంద్రు కలిసి జయరాములుపై కక్ష పెంచుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇటీవల బోరు వేయించుకుని మోటారు అమర్చిన సందర్భంగా పొలంలో విందు చేసుకుంటున్న సమయంలో జయరాములు అక్కడికి రావడంతో అతన్ని హత్య చేయాలని పథకం రచించినట్లు విచారణలో తేలింది.సోమవారం సాయంత్రం జయరాములు పొలం నుంచి తిరిగి వస్తుండగా గ్రామ ఆర్చి వద్ద కిరణ్, మోనిక అడ్డగించి గొడ్డలితో దాడి చేయడంతో జయరాములు అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం నిందితులు గ్రామం విడిచి పారిపోయినట్లు పోలీసులు వెల్లడించారు.రూరల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టి హైటెక్ బస్ స్టాండ్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నాయి. విచారణలో భూమి గెట్టు తగాదాల కారణంగానే హత్య చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు.భూమి, ఆస్తి తగాదాలను చట్టపరంగా పరిష్కరించుకోవాలని, చిన్న వివాదాలను హత్యల వరకు తీసుకెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ నరసింహ హెచ్చరించారు. ఇలాంటి కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు శిక్షలు పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కేసులో సమర్థంగా పనిచేసిన సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్నకుమార్, రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ బాలు నాయక్ మరియు పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు

# బహిరంగ మద్యపానంపై పోలీసుల ఉక్కుపాదం

**.డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా – 10 కేసుల నమోదు**

**.సూర్యాపేట, మే 26 ప్రభాతవార్త:**

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ అసాంఘిక చర్యలకు పాల్పడుతున్న వారిపై సూర్యాపేట పట్టణ పోలీసులు ఉక్కుపాదం మోపారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు నాలుగు ప్రత్యేక పోలీస్ బృందాలు ఏర్పాటు చేసి పట్టణ శివార్లలో విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్యతెలిపారు.బహిరంగంగా మద్యం సేవించడం ఒక అసాంఘిక చర్యగా, సామాజిక దురాచారంగా భావిస్తూ దీనిని అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ నిర్వహించి కొత్త వ్యవసాయ మార్కెట్ ప్రాంతం, అమ్మ గార్డెన్ పరిసరాలు, పుల్లారెడ్డి చెరువు ప్రాంతం, ఈనాడు కార్యాలయం వెనుక ప్రాంతం, సద్దల చెరువు చుట్టుపక్కల ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిపై మొత్తం 10 కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. మహిళలు, చిన్నారులు మరియు సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని ఇన్స్పెక్టర్ వెంకటయ్య



తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, నేరం రుజువైతే జైలు శిక్షలు కూడా తప్పవని హెచ్చరించారు. యువత సమాజానికి సహకరించాలని, ఎక్కడైనా ఇలాంటి ఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ ప్రత్యేక తనిఖీల్లో ఎస్ఐలు ఏడుకొండలు, మహేందర్‌నాథ్, శివతేజ, వెంకన్నలతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# 19.80 క్వింటాల జిలుగు పిఎసిఎస్ లో రైతులకు అందుబాటులో

**తిరుమలగిరి మే 26 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండలంలోని రైతులందరికీ 19.80 క్వింటాళ్ల జిలుగలు తిరుమలగిరి పిఎసిఎస్ సొసైటీలో ఉన్నవి కావలసిన రైతులు మీ యొక్క పట్టాదారుపాస్ పుస్తకము తీసుకొని స్థానిక మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో వచ్చి ఆన్లైన్లో నమోదు చేసుకొని సొసైటీ గోడౌన్ లో జిలుగ గింజలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. 30 కేజీల జీలుగ సంచి 50 సబ్సిడీలో రైతులకు రూపాయలు 2452=50 కు వస్తుంది కావున రైతులందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# రైతులు ధాన్యాన్ని కాపాడుకోవాలి

**తుంగతుర్తి . మే 26.ప్రభాతవార్త.**



వచ్చే సూచనలు ఉన్నాయి కాబట్టి రైతులు తమ ధాన్యాన్ని కాపాడుకోవాలని అదనపు కలెక్టర్ హరి సింగ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడుతూ ధాన్యం ఎగుమతులు త్వరలో అయ్యేలా చూడాలని ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభమై సమయంలో వర్షాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ధాన్యం త్వరగా ఎగుమతి అయ్యేలా చూడాలని అన్నారు. రైతులు తమ ధాన్యాన్ని కప్పి పెట్టుకోవాలని వర్షం బారిన పడకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. ప్రస్తుతం లారీల కొరత లేకుండా చూస్తామని అన్నారు. ఆయనతోపాటు తహసిల్దార్ దయానందం ఆర్ ఐ ఐకెపి నిర్వాహకులు రైతులు ఉన్నారు.

# 108 వాహనంలో మహిళకు సాధారణ ప్రసవం

**నూతనకల్. మే 26 ప్రభాతవార్త**

..అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే 108 అంబులెన్స్ సిబ్బంది



మరోసారి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని యడవల్లి గ్రామానికి చెందిన కె రాణి మంగళవారం ప్రసవ వేదనతో బాధపడుతున్న గర్భిణిని ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో, మార్గమధ్యంలోనే మహిళకు సాధారణ ప్రసవం నిర్వహించి తల్లి, శిశువును సురక్షితంగా ఉన్నారని డాక్టర్ వినయ్ రాజ్యలక్ష్మి యాకయ్య తెలిపారు సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని గర్భిణిని సమీప ఆసుపత్రికి తరలిస్తున్నారు. అయితే ప్రయాణ మధ్యలోనే ప్రసవ వేదనలు ఎక్కువ కావడంతో అంబులెన్స్‌లోనే అత్యవసర ప్రసవ సేవలు అందించారు. సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి మహిళకు సాధారణ ప్రసవం జరిపించారు. అనంతరం తల్లి మరియు శిశువును సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యుల పర్యవేక్షణలో ఉంచారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అత్యవసర సమయాల్లో 108 సిబ్బంది అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని స్థానికులు కొనియాడారు

## ఘనంగా అంతర్జాతీయ పైలెట్ దినోత్సవ వేడుకలు

**భువనగిరి రూరల్ మే 26ప్రభాతవార్త**

ఆపదలో ఉన్నవారిని ఆసుపత్రికి చేర్చి, ప్రాణాలు కాపాడటంలో రాత్రింబవళ్లు శ్రమిస్తున్న అంబులెన్స్ పైలట్ల (డ్రైవర్ల) సేవలు అమూల్యమైనవని యాదాద్రి జిల్లా 108 ఇన్చార్జి మహేష్ కుమార్ అన్నారు. అంబులెన్స్ పైలెట్స్ దినోత్సవం సందర్భంగా 108 జిల్లా కార్యాలయంలో పైలెట్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఎన్నో వృత్తులు ఉన్నప్పటికీ, కాలంతో పోటీ పడుతూ, ట్రాఫిక్‌ను సైతం లెక్కచేయకుండా ఒకరి ప్రాణాన్ని కాపాడాలనే తపనతో పనిచేసే అంబులెన్స్ డ్రైవర్ల వృత్తి అత్యంత పవిత్రమైనదని



అన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ తమ ప్రాణాలను పణంగా పెట్టి వేలాది మందిని కాపాడిన అంబులెన్స్ సారథులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకల్లో పైలెట్ లు ఎలేందర్, వెంకటేష్,విజయ్ ,సోమేష్ విశ్వం మహేష్ నరేష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా అవసరాలకు అనుగుణంగా పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**బీబీనగర్, మే 26 ప్రభాతవార్త:**

ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను వేగవంతం పూర్తి చేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మక్త అనంతారం గ్రామ సమీపంలోని ఎర్రకుంట సమీపంలోని బునాదిగాని కాల్వ ప్రాంతాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దెబ్బతిన్న కల్వర్టులను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించి వాటి పరిస్థితిపై అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. ధ్వంసమైన కల్వర్టుల నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఎక్కడెక్కడ కాలువలో ఇబ్బందులు ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోల్ల శ్యామ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, సర్పంచులు ధర్మబోయిన కిలేందర్, పంజాల శ్రీనివాస్ గౌడ్, నాయకులు చింతల శ్రీనివాస్ రెడ్డి, గండు బసవయ్య యాదవ్, చెరుకు బాల్ రాజ్ గౌడ్, దూడల మధు గౌడ్, బింగి ఐలయ్య యాదవ్, వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, బాల్ నరసింహ్మా, గ్యార వెంకటేష్ తదితరులు ఉన్నారు.




## వీవో భవన నిర్మాణానికి భూమిపూజ



**అడ్డగూడూరు, మే 26, ప్రభాత వార్త:**

మండలంలోని చిర్రగూడూర్ గ్రామంలో మంగళవారం రూ.10 లక్షల నిధులతో నిర్మించనున్న వీవో భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ చిత్తలూరి సోమనారాయణ భూమి చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల సమావేశాలు, సంక్షేమ కార్యక్రమాలు, గ్రామాభివృద్ధికి సంబంధించిన చర్చలకు ఈ భవనం కేంద్రంగా నిలుస్తుందని తెలిపారు. మహిళల సాధికారతకు వీవో భవనం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఏఈ శివ, ఉపసర్పంచ్ శీల లింగమల్లు, చిత్తలూరి కృష్ణ, చిత్తలూరి చైతన్య, లింగయ్య, చౌగోని సోమన్న, పొన్నగాని యాదగిరి, ఖమ్మంపాటి వెంకన్న, వార్డు సభ్యులు, మహిళా సంఘాల నాయకులు, వీవోలు, సీసీలు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల ప్రమోషన్ లో రిజర్వేషన్ కల్పించాలి

**మోత్కూర్ మే 26 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాల ప్రమోషన్లలోబీసీ రిజర్వేషన్లు కావాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మోత్కూర్ సబ్స్టేషన్లో జ్యోతిరావు పూలే సావిత్రిబాయి విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల ప్రమోషన్ లో బీసీలకు రిజర్వేషన్లు కావాలని సామాజిక న్యాయం అసమానతలు పోయి సంఘసంస్కర్తలు వచ్చినప్పుడే బీసీలకు సరియైన న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఉద్యోగాలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు ఉండాలని ప్రస్తుతం 16 మాత్రమే కొనసాగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు బీసీల కోసం ఉద్యమించాలని అందుకు తాను పూర్తిగా సహకారం చేసి ముందుంటానని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో బీసీలకు మరియు ఉద్యోగాలకు న్యాయం చేయడానికి సిద్ధంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం కూడా సరైన న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ గురుకుల పాఠశాలలను, పేద కుటుంబాలకు ఇచ్చే ఫీజు రియంబర్స్మెంట్లు ఎత్తివేయాలని ప్రయత్నిస్తుందని దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని అన్నారు. బీసీలకు గురుకుల పాఠశాలలు వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ తాను నాయకత్వం వహించి ఏర్పాటు చేస్తే దశలవారీగా రాష్ట్ర ప్రభుత్వం దానికి తూర్పు పొడుస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది వేల కోట్ల రూపాయల పెండింగ్ బిల్లును బీసీలకు



విడుదల చేయకుండా తాశ్చర్యం చేస్తుందని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్లో బీసీలకు 50 రిజర్వేషన్ బిల్లు పెట్టాలని పోరాటం చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల బీసీ సంఘం నాయకులు కురాకుల అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కే కుమార్ స్వామి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు జీ బ్రహ్మేంద్రరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్, కంపెనీ అధ్యక్షులు పి యాదగిరి, కంపెనీ కార్యదర్శి బొబ్బిలి మురళి, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ కందల సురేష్ కుమార్, ఎస్ సి ఓ హరీష్ కుమార్, డీఈ సంఘం వెంకటేశ్వర్, చౌటుప్పల్ డి ఈ ఎస్ మల్లికార్జున్ గౌడ్, డి ఈ డి పి టి శ్రీనివాసులు, విజయభాస్కర్ రెడ్డి,ఏ డి ఏ బాల నాయక్,జిల్లా అధ్యక్షులు కోట నరేష్, జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు,విద్యుత్ సంఘ నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బెల్లి లలిత 27వ వర్ధంతి

**బొమ్మలరామారం మే 26 ప్రభాతవార్త**

: మండల కేంద్రంలోని యాదవ్ సంఘం అధ్యక్షులు రాసాల ప్రవీణ్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం మలిదశ ఉద్యమకారురాలు బెల్లి లలిత 27వ వర్ధంతి నీ మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలోని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు బెల్లి లలిత ఆశయ సాధన కొరకై ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్ట ఉమాదేవి , భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్ పైలెట్, పిఏసిఎస్ చైర్మన్ గుదే బాల నరసయ్య,ఉప సర్పంచ్ ఏలబోయిన జంగయ్య ముదిరాజ్, దంతపెల్లి వంశి రెడ్డి, మాజీ భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుశంగల సత్యనారాయణ, గుదే బీరు మల్లయ్య, డాక్టర్ పాండు, దంతపల్లి సత్తిరెడ్డి, వంగ మధుసూదన్ రెడ్డి, దాసరి సాయి యాదవ్, బేతాళ శ్రీనివాసులు (గాంధీ) వార్డు సభ్యులు బైరబోయిన మల్లేష్ యాదవ్, బేతాళ బల నరసయ్య, షాదం భాస్కర్, బండి సంధ్యా నవీన్ గౌడ్, పర్రే రాజు, దేవస్థాన కమిటీ డైరెక్టర్ భైరబోయిన చంద్రయ్య యాదవ్, గుదే బాలరాజు, దాసరి నవీన్ యాదవ్, కర్ణ కంటి రాజు యాదవ్, మల్లబోయిన నరసింహా యాదవ్, భైరబోయిన రాజు యాదవ్,యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నాం

## చివరి గింజ కొనేవరకు కాంగ్రెస్‌ను నిద్రపోనివ్వం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు సమస్యలపై బీజేపీ రాష్ట్ర నాయకత్వం కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడపర్తి గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీజేపీ ప్రజాప్రతినిధుల బృందం మంగళవారం సందర్శించి రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంది. కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న పరిస్థితులను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడిన బీజేపీ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర విమర్శలు గుప్పించారు.రైతులు ఎండలో, వర్షంలో ధాన్యం కాపలా కాస్తూ నానా ఇబ్బందులు పడుతుంటే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం 80 శాతం కొనుగోళ్లు పూర్తయ్యాయని చెప్పడం దారుణం. నిజంగా ధైర్యం ఉంటే ఒకసారి కొనుగోలు కేంద్రాలకు వచ్చి రైతుల బాధలు చూడాలి అంటూ సీఎం పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం మూడు వారాల ఆలస్యంగా ప్రారంభించడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆయన ఆరోపించారు. అనేక చోట్ల 40 రోజులుగా ధాన్యం తూకాలు జరగక రైతులు ఆందోళన చెందుతున్నారని, లారీలు లేక కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని విమర్శించారు. ఇప్పటికే వర్షాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యం తడిసి రైతులకు భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో రైతులు తీవ్ర మనస్థాపంతో ధాన్యం రాశుల వద్దే ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటుచేసుకోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని పేర్కొన్నారు. రైతుల కష్టానికి సరైన కనీస మద్దతు ధర కూడా అందించడం లేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు ఆర్థిక సాయం అందిస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. ఈ పర్యటనలో బిజెపి సీనియర్ నాయకులు కాసం వెంకటేశ్వర్లు, నిజామాబాద్ ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి, భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, ఊట్కూరి అశోక్ గౌడ్ ,పాశం భాస్కర్ వంగేటి విజయభాస్కర్ రెడ్డి, దాసరి మల్లేశం, గుజ్జా సోమ నరసయ్య గుప్తా, తుమ్మల మురలీధర్ రెడ్డి బొట్టు అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర నాయకుల పర్యటన నేపథ్యంలో జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు హాజరయ్యారు. కొనుగోలు కేంద్రం వద్ద కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, రైతులు తమ సమస్యలను బీజేపీ నేతల దృష్టికి తీసుకెళ్లారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని, తక్షణమే ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు చెల్లింపులు చేయాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిస్థితిపై త్వరలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణ చేపడతామని కూడా హెచ్చరించారు



# ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**చివరి గింజ కొనే వరకు రైతులతో కలిసి కొట్లాడుతాం బిజెపి అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

**భువనగిరి రూరల్ మే 26 ప్రభాతవార్త**



ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందడంతో రైతులు మండుటెండల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిజెపి అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం అన్నదాతకు అండగా రైతు గోసాబిజెపి భరోసా పేరుతో నిర్వహిస్తున్న బస్సు యాత్రలో భాగంగా రెండవ రోజు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడపర్తి ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. నెలల తరబడి కొనుగోలు చేయకుండా ఉన్న ధాన్యంరాశుల వద్ద నిరీక్షిస్తున్న రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రైతులు తాము పండించిన పంటలను



అమ్ముకోవడానికి నెలల తరబడి మండుటెండల్లో కొనుగోలు కేంద్రాల్లోనే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటూ ప్రాణాలు సైతం కోల్పోతున్నా ప్రభుత్వానికి చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీలు అంటూ రైతాంగానికి ఎన్నికల ముందు హామీలు ఇచ్చిగద్దెనెక్కి ఇప్పుడు రైతులను హరిగోస పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ధరణి పోర్టల్ రద్దుచేసి కొత్త రెవెన్యూ చట్టం, పోడు భూములకు పట్టాలు ఇస్తాం అన్న హామీలు తుంగలో తొక్కారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరి గింజ వరకు కొంటాం అంటూ రైతులను మోసం చేయొద్దని వర్షాకాలం సమీపిస్తున్నందున కొనుగోళ్ల వేగవంతం చేసి రైతులని ఆదుకోవాలని కోరారు. రైతులకు అండగా బిజెపి ఉందని చివరి గింజ కొనే వరకు రైతులతో కలిసి కొట్లాడుతామని హెచ్చరించారు. జిల్లా బిజెపి అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, నిజామాబాద్ ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, వేముల అశోక్, కాసం వెంకటేశ్వర్లు, గూడూరు నారాయణ రెడ్డి, పడమటి జగన్మోహన్ రెడ్డి, మాయ దశరథ, రత్నపురం బలరాం, చీర్క సురేష్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు

# కళ్ళకు గంతలతో వివోఏ ల వినూత్న నిరసన

**తొమ్మిదవ రోజుకు చేరుకున్న వివోఏ ల దీక్ష**



**ఆత్మకూరు(ఎం) మండలం, మే, 26:**

వివోలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రధాన డిమాండ్ తో కొనసాగుతున్న వివోఏ ల సమ్మె 9 రోజుకు చేరుకుంది. మండల సమాఖ్య కార్యాలయం ఎదుట మంగళవారం 9 వ రోజు దీక్షలో వివోఏలు కళ్ళకు గంతలు కట్టుకుని వినూత్న రీతిలో నిరసన దీక్ష కు కూర్చున్నారు. ప్రభుత్వం, అధికారులు తక్షణమే మా న్యాయమైన డిమాండ్స్ ను అమలు చేయాలని వివోఏ లకు ఉద్యోగ భద్రత కల్పించి వేతనం ఇరవై వేలు చేయాలని అర్హత గల వారికి సీసీ లుగా ప్రమోషన్ ఇవ్వాలని కోరారు. ఈ దీక్షల్లో వివోఏ జేఏసి జిల్లా అధ్యక్షురాలు ఎం శిరీష, నాయకులు తవిటి స్వప్న, నాగభూషణం, తుమ్మల సరిత, పులుసాని సునీతా, ఉప్పల విజయ, కాన్ రాజు నాగరాణి, వేముల నర్సింహ్మా, వేములకొండ శ్రీనివాస్, కాసాని ధనమ్మ, పోలేపాక భాగ్యమ్మ, బూడిద సుచరిత, మర్రిపల్లి ప్రమీల, గొర్రెంకాల నిర్మల, పాశం శ్యామల, కే మోనిక, పి వనిత, ఎం విజయలక్ష్మి, యాస మహేశ్వరి లు పాల్గొన్నారు

# కల్తీ విత్తనాలపై ఉక్కుపాదం హెచ్‌డీ కాటన్ విక్రయిస్తే కఠిన చర్యలు

**సన్న రకాల వరి విత్తనాలకు ప్రాధాన్యం ఇవ్వాలియూరియా వినియోగం తగ్గించి నానో యూరియాను ప్రోత్సహించాలిరెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని విత్తన, ఎరువుల డీలర్లతో నిర్వహించిన కీలక సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి పలు ముఖ్య సూచనలు చేశారు. రైతులను మోసం చేసే కల్తీ విత్తనాల విక్రయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరిస్తూ, జిల్లాలో ఎక్కడైనా కల్తీ విత్తనాల విక్రయం జరిగినట్లు తెలితే సంబంధిత డీలర్లు, ప్రోత్సహించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సన్న రకాల వరి విత్తనాలను ప్రోత్సహించాలని డీలర్లకు సూచించారు. మార్కెట్లో నాణ్యమైన విత్తనాలు మాత్రమే అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. ఇక పత్తి సాగుకు సంబంధించి ప్రభుత్వం నిషేధించిన హెచ్‌డీ కాటన్ విత్తనాలను జిల్లాలో ఎక్కడా విక్రయించరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిషేధిత విత్తనాల విక్రయం జరిగితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యూరియా వినియోగంపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. యూరియాను రైతులకు పారదర్శకంగా అందించేందుకు యాప్ ద్వారా బుకింగ్ విధానాన్ని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. అధిక రసాయన ఎరువుల వాడకం వల్ల భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు, భూసార నష్టం తలెత్తే అవకాశాలు ఉన్నాయని పేర్కొంటూ, యూరియా వినియోగాన్ని తగ్గించి నానో యూరియాను ప్రోత్సహించాలని డీలర్లకు సూచించారు. రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. రైతు సంక్షేమం, నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తుల లక్ష్యంతో ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి పుణ్యాల రమణారెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ అధికారులు, విత్తన , ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ చేపట్టాలి.

**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**.సూర్యాపేట, మే26,ప్రభాతవార్త:**



జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని , రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం చివ్వెంల మండలం బిబి గూడెం లోని శివ దుర్గ రైస్ మిల్, తిరుమలగిరి మండలాల్లోని ఇటూరు గ్రామంలో సోమేశ్వర రైస్ మిల్ ఇండస్ట్రీ, వ్యవసాయ మార్కెట్, పారా రైస్ మిల్, తాటిపాముల పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే ఆన్ లోడింగ్ చేయాలని, మిల్లర్లు ధాన్యం దిగుమతిలో జాప్యం చేయకూడదని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేలా రవాణా సౌకర్యాలను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ మోహన్ బాబు, డిఎం సివిల్ సప్లై శ్రీధర్ రెడ్డి, చివ్వెంల తహసిల్దార్ చంద్రశేఖర్, తిరుమలగిరి తహసిల్దార్ హరిప్రసాద్, రైస్ మిల్లర్లు యజమానులు తదితరులు పాల్గొన్నారు

# దాన్యం కొనుగోలు పక్రియను వేగవంతం చేసి, రైతులను ఆదుకోవాలి

**మోత్కూర్ మే 26 ప్రభాతవార్త**

వర్షాకాల సీజన్ ప్రారంభం అవుతుండటంతో మండలంలోని ధాన్యం కొనుగోళ్ల పక్రియ వేగవంతం చెయ్యాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూఅరుకాలం కష్టపడి పండించిన వరి దాన్యాన్ని అమ్ముకోవడానికి రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని అన్నారు. రైతులు తక్కువ ధరకు దాన్యాన్ని అమ్ముకోని నష్టపోకుండా ఉండాలనే ఉద్యేశ్యంతో కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ, నిర్వహణ లోపం అధికారుల నిర్లక్ష్యం మూలంగా రైతులు ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు. లారీల కొరత తేమ తాలు శాతం ఎక్కువగా ఉందని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తీసిన తరుగు కంటే అదనంగా క్వింటాలుకు నాలుగు నుండి ఐదు కేజీలు తరుగు పేరుతో మిల్లర్ల దోపిడీతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. అర్భాటంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా, కాంటాలు వేయడంలో కాలయాపన చేయడంతో దాన్యం రాసులు పేరుకుపోయాయని, కాంటాలు వేసిన దాన్యం మిల్లుల వద్ద దిగుమతులు కాకపోవడంతో రోజుల తరబడి రైతులు వేచి చూడవలసి వస్తుందని అన్నారు. రోహిణి కార్తె ప్రవేశంచడంతో దున్నకాలు ప్రారంభించాలని రైతులు ఆందోళన చెందుతున్నారని, దాన్యం అమ్ముడుపోక, పంటసాగుకు పెట్టుబడులు లేక, రైతులు దిక్కులు చూసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. వర్షాకాలం సమీపిస్తునందున దాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి, రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీకి గోలి నరేందర్ రెడ్డి రాజీనామా

**బీబీనగర్, మే 26 ప్రభాతవార్త**



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఇందిరమ్మ కమిటీకి రాజీనామా చేస్తూ మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంతకాలం తనకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు, మిత్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజాసేవ లక్ష్యంగా పని చేసిన తన ప్రయాణంలో అందరి సహకారం ఎంతో బలాన్నిచ్చిందన్నారు. కొన్ని వ్యక్తిగత కారణాల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ నిర్ణయం పూర్తిగా వ్యక్తిగతమైందేనని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు సేవ చేయాలనే తన సంకల్పం కొనసాగుతుందని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ప్రతి సందర్భంలో మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ జీవితాంతం రుణపడి ఉంటానని గోలి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు

## కేకే ను కలిసిన కేయు విసి

**ఎడ్యుకేషన్ కేయు, మే 26 ప్రభాతవార్త :**



హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశవరావును కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయానికి సంబంధించిన పలు అకాడెమిక్, పరిపాలనా అంశాలపై వారు విస్తృతంగా చర్చించారు. కాకతీయ విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవ సంవత్సరంలోకి అడుగుపెట్టడం, అలాగే యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల శతాబ్ది ఉత్సవాలను జరుపుకుంటున్న నేపథ్యంలో విశ్వవిద్యాలయ అభివృద్ధికి అవసరమైన నూతన నిర్మాణాలు, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నుంచి అధిక సహకారం అందించాలని ఉపకులపతి కోరారు. అదేవిధంగా విశ్వవిద్యాలయంలోని పి.వి. నరసింహారావు విజ్ఞాన కేంద్రానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కూడా ఉపకులపతి డాక్టర్ కె. కేశవరావును అభ్యర్థించారు. ఈ విషయాలపై డాక్టర్ కె. కేశవరావు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## బాల్య వివాహాలు వద్దు



**కొడకండ్ల, మే 26 ప్రభాతవార్త :**

బాల్య వివాహాలు ఎవరూ చేయవద్దని ఎంపీడీవో శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. ఎంపీడీవో కార్యాలయంలో ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం మహిళ విభాగానికి సంబంధించిన బాల్యవివాహాల రహిత నిర్మూలన కార్యక్రమం పై గోడ పత్రికను అధికారులు ఆవిష్కరించారు. సిడీపీవో విజయచంద్రిక మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలించడానికి అంగన్వాడి టీచర్లు సర్వే ఆధారంగా వారి పరిధిలో ఉన్న బాల్య వివాహాలను గుర్తించి సంబంధిత స్థానిక పోలీసులకు, చైల్డ్ హెల్ప్ లైన్ కి సమాచారం ఇవ్వాలని సూచించారు. వక్తలు బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ఏ ఒక్క బాల్యవివాహం జరుపుటకు వీలులేదని, బాల్యవివాహాలు నిర్మూలించుటకు దానికి సంబంధిత అధికారులు, గ్రామపెద్దలు, విద్యావంతులు , ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బాల్య వివాహాలు నిర్మూలించడానికి అందరు సమిష్టిగా కలిసికట్టుగా సమావేశాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎమ్మార్వో అనిల్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఎటువంటి బాల్య వివాహాలు జరగకుండా సంబంధిత శాఖలను సమన్వయం చేస్తు అందరూ ముందుకుపోవాలని బాల్య వివాహాల నిర్మూలనకు నడుం బిగించాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టడం, పూర్తిగా నిర్మూలించుటకు గ్రామ పెద్దలు సర్పంచులు దండోరా కార్యక్రమాలను వీధి వీధిన నిర్వహించాలని అలాగే బాల్య వివాహాలను చేసిన వారికి ,ప్రోత్సహించిన వారికి తగిన సెక్షన్ కింద కేసు నమోదు చేయబడుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు సరళ, బుక్క సారిక , సఖి కేంద్రం సిబ్బంది రేణుక, సూపరిండెంట్ ఇందిరా టీచర్లు తల్లులు సర్పంచులు, గ్రామ కార్యదర్శులు ,వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు



**నడిగూడెం, మే 26, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని సిరిపురం గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తూ డ్రైనేజీ పూడికతీత పనులను వేగవంతంగా చేపడుతున్నారు. గ్రామ సర్పంచ్ వెంపటి రామారావు, ఉప సర్పంచ్ కొత్తపల్లి రమేష్ స్వయంగా పనులు పరిశీలిస్తూ ఎక్కడ నీటి నిలువ లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. గ్రామంలోని ప్రధాన కాలనీలలో డ్రైనేజీలలో పేరుకుపోయిన మురుగు చెత్తను తొలగిస్తూ పారిశుధ్య కార్మికులతో పనులు నిర్వహిస్తున్నారు. వచ్చే వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ వెంపటి రామారావు తెలిపారు. గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు ప్రతి వార్డులో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని ప్రజలకు కూడా చెత్తను డ్రైనేజీలలో వేయకుండా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనతోనే మహిళా సాధికారత సాధ్యం: జిల్లా కో ఆర్డినేటర్ చైతన్య



**మునగాల ,మే 26, ప్రభాతవార్త :**

బాల్యవివాహాల నిర్మూలనతోనే మహిళల సాధికారత సాధ్యమని జిల్లా కో ఆర్డినేటర్ చైతన్య అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఖిఖి99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికఖిఖి మహిళా వారోత్సవాలలో భాగంగా మునగాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాల్య వివాహాల నిర్మూలనపై మంగళవారం మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్‌వాడీ సూపర్వైజర్ శ్రీలత ఐ సి పి ఎస్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి శాపంగా మారిన బాల్య వివాహాల ను పూర్తిగా నిర్మూలించినప్పుడే మహిళా సాధికారత సాధ్య మవుతుందని అన్నారు. చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడం వల్ల బాలికలు శారీరకంగా, మానసికంగా తీవ్రమైన ఇబ్బందులకు గురవుతారని, వారి చదువు మధ్యలోనే ఆగిపోయి భవిష్యత్తు అంధకారమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహాల నిరోధక చట్టాల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు .ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

తెలంగాణ స్నేహ గ్రూపుల పై అవగాహ నక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాలికల రక్షణ, వారి హక్కుల కోసం ఏర్పాటు చేసిన స్నేహ గ్రూపుల ప్రాముఖ్యత ను కల్పిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని బాలికలు, యువతులు తమ సమస్యలను పంచుకోవడానికి, బాల్య వివాహాలు, వేధింపుల వంటి సామాజిక అరిష్టాలపై పోరాడటానికి ఈ స్నేహ గ్రూపులు ఒక అద్భుతమైన వేదికగా పనిచేస్తున్నాయని తెలిపారు. బాలికలు ధైర్యంగా ముందడుగు వేసి ఈ గ్రూపుల ద్వారా లభించే ప్రభుత్వ సహాయాన్ని, రక్షణను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, అంగన్వాడి సూపర్వైజర్ శ్రీలత, పంచాయితీ సెక్రటరీ చంద్రశేఖర్, మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ వినోద్, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం అందచేత

**రాజాపేట మే 26 ప్రభాతవార్త**

రాజాపేట మండలం బేగంపేట గ్రామములో ఇటీవల మరణించిన, నిరుపేదలకు సంబంధించిన రెండు కుటుంబాలు నాగారం పెద్ది రాజమ్మ, కొమ్ము బాలమ్మ, వృద్యాప్యంతో మరణించగా గ్రామ ఉప సర్పంచ్ బద్ధం మధుసూదన్ రెడ్డి ఆయా కుటుంబాలను పరామర్శించి, ఆర్థికసాయంగా ఒక్కొక్కరికి 50 కిలోల బియ్యం ఉచితంగా అందజేశారు, ఈ ఆర్థిక సహాయ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు, దేవి సుధాకర్, నాగారం రామచంద్రం, భోగ హరినాథ్, జిట్ట ఉదయ్ కిరణ్ రెడ్డి, జిట్ట సత్య వర్రెడ్డి, దేవనపల్లి రాజు, చిందిగారి కృష్ణ, తోట సత్తయ్య, వాకిటి రామచన్ద్రద్ర, ఒగ్గు కరుణాకర్ పాల్గొన్నారు,

## చేతికి తాకే ఎత్తులో విద్యుత్తు వైర్లు.....

### అధికారులు పట్టించుకోవడం లేదని రైతుల ఆరోపణ....



**.. రాజాపేట, మే 26 ప్రభాతవార్త**

ప్రాణాపాయ స్థితిలో విద్యుత్తు వైర్లు ఉన్నాయని, పొలంలో పనులు చేసేందుకు ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తుందని విద్యుత్తు అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకోవడంలేదని రాజపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన లేగల యాదగిరి, లేగల లాలయ్య లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. తమ బాధలను ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ వ్యవసాయ క్షేత్రంలో పనులు చేసుకునేందుకు సేద్యం చేసుకునేందుకు ప్రమాదకరంగా 11 కెవి విద్యుత్తు లైను చేతుకు అందెంత ఎత్తులో మాత్రమే ఉన్నాయని పలుమార్లు ఇబ్బందులు ఎదుర్కొని ప్రాణాపాయం నుంచి బయటపడినట్లు తెలిపారు. ఈ విషయాన్ని సంబంధిత విద్యుత్తు ఎఈ, బేగంపేట విద్యుత్తు అధికారులకు లకు తెలియజేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. స్థానిక సర్పంచ్ ద్వారా కూడా పి విషయాల్ని తమ బాధను తెలిపినట్లు రైతులు చెప్పారు. రైతుల ప్రాణాలకు ఇబ్బందులు కలగకముందే విద్యుత్తు అధికారులు వెంటనే స్పందించి రెండు విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేయడంతో సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు.

## బెల్లీ లలితక్క ఆశయ సాధనకు కృషి చేయాలి



**తుర్కపల్లి, మే 26 ప్రభాతవార్త**

బెల్లి లలితక్క ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గ్రామ సర్పంచ్ బొత్త రాములు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో బెల్లి లలితక్క వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా గాయకురాలు బిల్లి లలితక్క ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ మండల కార్యదర్శి కలకుంట సత్యనారాయణ, వార్డు సభ్యులు , గ్రామస్తులు,పాల్గొన్నారు

## బాల్య వివాహా నిర్మూలన కార్యక్రమం

**తరిగొప్పుల,మే 26, ప్రభాతవార్త :**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో మహిళ విభాగానికి సంబంధించిన బాల్యవివాహాల రహిత నిర్మూలన కార్యక్రమంపై మండల కేంద్రంలో పాటు, పోతారాం, అంకుశపురం గ్రామాలలో మంగళవారం అధికారులు గోడ పత్రికను ఆవిష్కరించారు. గామపంచాయతీ ఆవరణలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రంగమ్మ మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలించడానికి అంగన్వాడి టీచర్లు సర్వే ఆధారంగా వారి పరిధిలో ఉన్న బాల్య వివాహాలను గుర్తించి సంబంధిత స్థానిక పోలీసులకు, చైల్డ్ హెల్ప్ లైన్ కి సమాచారం ఇవ్వాలని సూచించారు. అధికారులు బాల్యవివా హాల వల్ల ఆడ పిల్లలకు జరిగే అనర్థాల గురించి వివరించారు.ఎం పి డి ఓ దేవేందర్ రెడ్డి, సర్పంచ్ జ్యోతి రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా 18 సంవత్సరాలు నిండని ఆడపిల్లలకు విరుద్ధంగా బాల్య వివాహాలు జరిపితే దానికి కారణమైన ప్రతీ ఒక్కరికి కఠిన శిక్ష ఉంటుందని, దీనిని మనం ఆచరణ లో పెట్టాలని సూచించారు. బాల్యవివాహాలు నిర్మూలించుటకు దానికి సంబంధిత అధికారులు, గ్రామపెద్దలు, విద్యావంతులు , ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎన్ జానకి,ఎంపీఓ కృష్ణకుమారి, డిస్టిక్ చైల్డ్ ప్రొడక్షన్ ఆఫీసర్ రంజిత్,వార్డ్ మెంబర్లు, ఏ ఎన్ ఎం వసంత,కార్యదర్శులు,అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, వివోలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.